

# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

GST No.37ACDFM5465G1Z1

RNI-APTEL/2012/46499

మహారాష్ట్ర డిప్యూటీ సీఎంగా సునేత్ర పవార్ కానున్నారా?



సంపుటి : 14 | సంచిక : 33 | తెలంగాణ ఆంధ్రప్రదేశ్ | ఎడిటర్ : మహేష్ యాదవ్ | 01-02-2026 | పేజీలు :12 | వెల :03/-


# ప్రజల ప్రభుత్వమిది సంక్షేమమే మా లక్ష్యం

## -మంత్రి టి.జి. భరత్

- ఒక రోజు ముందుగానే అందిన 'ఎన్టీఆర్ భరోసా' పెన్షన్లు
- కర్నూలు 52వ వార్డులో మంత్రి ఇంటింటికీ వెళ్లి పింఛన్ల పంపిణీ
- దేశంలోనే అత్యధిక పెన్షన్ ఇస్తున్న రాష్ట్రం ఏపీ

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**

కూటమి ప్రభుత్వం ప్రజల పక్షపాతి అని, ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తూ ప్రజలకు లబ్ధి చేకూరుస్తోందని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం మరియు ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి. భరత్ పేర్కొన్నారు. శనివారం కర్నూలు నగరం 52వ వార్డు పరిధిలోని కొండారెడ్డి బురుజు నుంచి సాయిబాబా గుడి వరకు సుమారు 15 మంది లబ్ధిదారులకు ఆయన స్వయంగా 'ఎన్టీఆర్ భరోసా' పెన్షన్లను పంపిణీ

మిగతా 3లో ........






# అంబటి రాంబాబుపై మంత్రుల ఆగ్రహం

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుపై వైసీపీ నేత అంబటి రాంబాబు చేసిన వ్యాఖ్యలు రాష్ట్ర రాజకీయాల్లో తీవ్ర విమర్శలకు దారి తీస్తున్నాయి. ఈ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించిన రాష్ట్ర మంత్రులు.. అంబటి వ్యాఖ్యలు సభ్య సమాజాన్ని అవమానించే విధంగా ఉన్నాయని మండిపడ్డారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించేలా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.(తగిన మూల్యం చెల్లించుకోవాల్సిందే.. హోంమంత్రి వంగలపూడి అనిత మాట్లాడుతూ.. అంబటి రాంబాబు వ్యాఖ్యలు అత్యంత నీచమైనవని అన్నారు. సీఎం చంద్రబాబు లాంటి నిబద్ధత కలిగిన నాయకుడిపై ఇష్టానుసారంగా మాట్లాడటం సహించబోమని స్పష్టం చేశారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించేలా వ్యవహరించిన వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అంబటి రాంబాబు వ్యాఖ్యలు.. రెచ్చగొట్టే విధంగా ఉన్నాయని, ఇది డైవర్షన్ రాజకీయాలేనని విమర్శించారు. ప్రజా సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలపై ప్రభుత్వం దృష్టి పెడుతుంటే.. వైసీపీ నేతలు అనవసర వ్యాఖ్యలతో రాజకీయ వాతావరణాన్ని కలుషితం చేస్తున్నారని తెలిపారు.

# ముగిసిన మేడారం మహా జాతర

## -రెండు కోట్ల మంది భక్తుల రాక

**పల్లె వెలుగు**



మేడారం మహా జాతర ప్రశాంతంగా ముగిసింది. నాలుగు రోజుల్లో రెండు కోట్ల మంది పైచిలుకు భక్తులు మేడారం జాతరకు తరలి వచ్చారు. మహా జాతర వేళ భక్తులు తెలంగాణ రాష్ట్రం నుంచే కాకుండా దేశం నలుముల నుంచి పెద్ద ఎత్తున తరలివచ్చి అమ్మవార్లను దర్శించుకున్నారు. మేడారం మహా జాతర ప్రశాంతంగా ముగిసింది నాలుగు రోజుల్లో రెండు కోట్ల మంది పైచిలుకు భక్తులు మేడారం జాతరకు తరలి వచ్చారు. మహా జాతర వేళ భక్తులు తెలంగాణ రాష్ట్రం నుంచే కాకుండా దేశం నలుమూలల నుంచి పెద్ద ఎత్తున తరలివచ్చి అమ్మవార్లను దర్శించుకున్నారు.

# సిట్ నోటీస్‌పై కేసీఆర్ అభ్యంతరం




జూబ్లీహిల్స్ ఏసీపీకి మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్.. ఆరు పేజీల సుదీర్ఘ లేఖ రాసి సిట్ నోటీస్‌పై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. విచారణ పేరుతో నోటీసులు జారీ చేసిన విధానం చట్ట విరుద్ధమని పేర్కొన్నారు.సిట్ నోటిస్‌పై కేసీఆర్ అభ్యంతరం. జూబ్లీహిల్స్ ఏసీపీ వెంకటగిరికి మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కె. చంద్రశేఖర్ రావు ఆరు పేజీల సుదీర్ఘ లేఖ రాశారు. క్రైమ్ నంబర్ 243/2024 విచారణకు సంబంధించి తన వివరణను ఈ లేఖలో వివరించారు. గోడపై నోటీసు అతికించడంపై కేసీఆర్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. చట్ట విరుద్ధంగా నోటీసులు అతికించడం రాజ్యాంగ విరుద్ధమని కేసీఆర్ స్పష్టం చేశారు. 65 ఏళ్లు దాటిన వ్యక్తులను.. వారి నివాసం వద్దే విచారించాలని చట్టం చెబుతోందని గుర్తు చేశారు. తాను ప్రస్తుతం ఎర్రవల్లి నివాసంలో ఉంటున్నానని, అక్కడే విచారణ జరపాలని పోలీసులకు స్పష్టంగా తెలిపారు.



# ప్రధాని మోడీ పర్యటన వేళ..పంజాబ్‌లో

## బాంబు బెదిరింపులు

- శనివారం ఇమెయిల్స్ ద్వారా బాంబు బెదిరింపులు
- డేరా బాలన్‌కు మాత్రం ప్రత్యక్ష బెదిరింపు
- వెంటనే పోలీసు అధికారులు బాంబు స్క్వాడ్లను
- పిలిపించి పాఠశాలల ఆవరణలో తనిఖీలు

**పల్లె వెలుగు**

రేపు ప్రధాని మోడీ పంజాబ్‌లో పర్యటించనున్నారు. ఈ నేపథ్యంలో జలంధర్‌లోని డేరా సచ్‌ఖండ్ బల్లాన్, రెండు పాఠశాలలకు వచ్చాయి.అయితే పేలుడు పదార్థాలు లభ్యం కాకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. గురు రవిదాస్ జయంతి సందర్భంగా ప్రధానమంత్రి ఆదివారం డేరా బాలన్‌ను సందర్శించనున్నారు. బెదిరింపులు వచ్చిన ఆ ఇమెయిల్‌ను పోలీసులు ట్రేస్ చేస్తున్నారు. దీనిపై దర్యాప్తు ప్రారంభించారు.

# కుప్పకూలిన బంగారం, వెండి ధరలు

**బిజినెస్ :** ఎంసిఎక్స్ లో బంగారం, వెండి ధరలు ఒక్కరోజులో 15 శాతం వరకు పడిపోయాయి. అమెరికా ఫెడరల్ రిజర్వ్ ఛైర్మన్ నియామక వార్తలు, లాభాల స్వీకరణ, బలమైన డాలర్ ప్రభావం చూపించాయి. ఎంసిఎక్స్ లో ఫిబ్రవరి బంగారు ఫ్యూచర్లు మధ్యాహ్నం ట్రేడింగ్ సమయంలో 9 శాతం మేర క్షీణించాయి. 10 గ్రాములకు దాదాపు రూ.15,000 తగ్గి ధర రూ.1,54,157కు చేరింది. ఇటీవల నమోదైన రికార్డు గరిష్ట స్థాయి నుంచి చూస్తే బంగారం ధర సుమారు రూ.26,600 మేర పడిపోయింది. శాతం లెక్కన ఇది 14.7 శాతానికి పైగా తగ్గుదలగా మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి.



# జాతిపితకు ఘనమైన నివాళి

మహబూబ్ నగర్ వార్తలు



అమరవీరుల దినోత్సవాన్ని పురస్కరించుకుని కమల్ హాసన్, గోపాల కృష్ణ గాంధీ సందేశాలతో రూపొందిన 'లీడ్ ఆన్ గాంధీ' అనే డాక్యుమెంటరీ శుక్రవారం విడుదలైంది. భారతదేశ నైతికత, ప్రజాస్వామ్య విలువల నుంచి పుట్టిన గొంతులు ఇందులో ఇంటెన్స్‌గా వినిపిస్తాయి. ఈ డాక్యుమెంటరీ మోహన్ దాస్ కరంచంద్ గాంధీని హత మార్చిన బుల్లెట్ ప్రయాణాన్ని ఇటలీ గనుల నుంచి, న్యూఢిల్లీ బిర్లా హౌస్ వరకు చూపించిన తీరు ఆలోచన రేకెత్తించేలా వుంది. ఒకే ఒక బుల్లెట్ కథ ద్వారా, హింస ఎలా దేశాలు, సరిహద్దులు దాటుతుందో, శాంతి ఆలోచనలు మాత్రం ఎంత కష్టంగా ప్రయాణిస్తాయో ఈ ఫిల్మ్ స్పష్టంగా చూపిస్తుంది. ఇది కేవలం చరిత్రాత్మక డాక్యుమెంటరీ కాదు.

# జూబ్లీహిల్స్ ఏసీపీకి కేసీఆర్ లేఖ

**పల్లె వెలుగు**




రాష్ట్రంలోని ప్రతి గ్రామంలో ప్రభుత్వం దిష్టిబొమ్మలను దగ్ధం చేయాలని, ప్రతి మున్సిపల్, నియోజకవర్గ కేంద్రాల్లో బైక్ ర్యాలీలు, నల్ల జెండాలతో నిరసనలు తెలపాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం తీరును నిరసిస్తూ ధర్నాలు, రాస్తారోకోలు శాంతియుతంగా చేపట్టాలని బీఆర్ఎస్ నిర్ణయించింది. మాజీ మంత్రులు, సీనియర్ నాయకులు, ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు ఆందోళనల్లో పాల్గొనాలని కేటీఆర్ పిలుపునిచ్చారు. నిరసనలు శాంతియుతంగా చేపట్టాలని, పోలీసులతో ఘర్షణలకు దిగవద్దని సూచించారు. కాగా, కేసీఆర్ రేపు ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) విచారణకు హాజరు కానున్నారు. న్యాయ నిపుణులతో చర్చించిన అనంతరం ఆయన విచారణకు హాజరు కావాలని నిర్ణయించారు. నందినగర్‌లోని నివాసంలో సిట్ ఆయనను విచారించనుంది.

# ఆదివారం తెరుచుకోనున్న స్టాక్ మార్కెట్లు

ఆదివారం (ఫిబ్రవరి 1) దేశీయ స్టాక్ ఎక్స్చేంజ్‌లు తెరుచుకోబోతున్నాయి. సాధారణంగా శని, ఆదివారాలు స్టాక్‌మార్కెట్లకు సెలవు. బడ్జెట్ ప్రవేశపెట్టే రోజు కావడంతో అదివారం అయినప్పటికీ ఫిబ్రవరి 1న స్టాక్ మార్కెట్లు పని చేయనున్నాయి. ఆదివారం (ఫిబ్రవరి 1) దేశీయ స్టాక్ ఎక్స్చేంజ్‌లు తెరుచుకోబోతున్నాయి. సాధారణంగా శని, ఆదివారాలు స్టాక్‌మార్కెట్లకు సెలవు. అయినప్పటికీ ఫిబ్రవరి 1న స్టాక్ మార్కెట్లు పని చేయనున్నాయి సాధారణ రోజుల మాదిరిగానే ఉదయం 9:15 గంటల నుంచి సాయంత్రం 3:30 గంటల వరకు మార్కెట్ కార్యకలాపాలు సాగుతాయి.

# 'కరెంట్' సమ్మర్ యాక్షన్ ప్లాన్

- డిమాండ్‌కు తగినట్లుగా సరఫరాకు 'ఎస్పీడీసీఎల్' చర్యలు
- అదనంగా 7,531 డీటీఆర్స్, 256 పీటీఆర్స్ ఏర్పాటు
- ఫిబ్రవరి మొదటి వారానికి పూర్తయ్యేలా డిస్కం ప్రత్యేక దృష్టి
- రానున్న వేసవి కాలంలో పెరగనున్న డిమాండ్



## పేదల ముంగిటకే 'ఎన్టీఆర్ భరోసా' పెన్షన్: కార్పొరేషన్ చైర్‌పర్సన్ కమ్మరి పార్వతమ్మ





**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**
పేదల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం అందిస్తున్న 'ఎన్టీఆర్ భరోసా' పెన్షన్లు లబ్ధిదారులకు పారదర్శకంగా అందుతున్నాయని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ చైర్‌పర్సన్ కమ్మరి పార్వతమ్మ పేర్కొన్నారు. శనివారం వీకర్ సెక్షన్ కాలనీలోని 41వ వార్డు పరిధిలో ఉన్న 79, 82వ బూత్‌లలో ఆమె పెన్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆమె లబ్ధిదారులతో నేరుగా మాట్లాడారు. సచివాలయ సిబ్బంది ప్రతి నెలా ఒకటో తేదీనే నేరుగా ఇంటికి వచ్చి పెన్షన్ అందిస్తున్నారా? లేదా? అని ఆరా తీశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. గతంలో పెన్షన్ కోసం వృద్ధులు, వికలాంగులు కార్యాలయాల చుట్టూ తిరగాల్సి వచ్చేదని, కానీ ప్రస్తుత ప్రభుత్వ హయాంలో లబ్ధిదారుల ముంగిటకే సాయం అందుతోందని హర్షం వ్యక్తం చేశారు. పాల్గొన్న ముఖ్య నేతలు: ఈ కార్యక్రమంలో 37వ వార్డు ఇంచార్జ్ సుతారు రాఘవేంద్ర, సీనియర్ కార్యకర్త ఇమ్మనియేలు, బూత్ ఇంచార్జ్‌లు వెంకటేష్, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు. ముఖ్య విశేషాలు: పర్యవేక్షణ: 41వ వార్డులోని 79, 82వ బూత్‌లలో పెన్షన్ల పంపిణీ. నేరుగా ఇంటికే: సచివాలయ సిబ్బంది పనితీరుపై లబ్ధిదారులతో చర్చించిన చైర్‌పర్సన్. ప్రభుత్వ లక్ష్యం: అర్హులైన ప్రతి ఒక్కరికీ సకాలంలో భరోసా కల్పించడం.

## ఒకరోజు ముందుగానే పింఛన్ పండుగ ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణీ

**-టిడిపి సీనియర్ నాయకులు ఉమాపతి నాయుడు.**





**ఆదోని (పల్లె వెలుగు):**
ఈరోజు ఆదోని పట్టణంలో ఒకరోజు ముందే ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమం మాజీ శాసనసభ్యులు, ఆదోని తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మీనాక్షి నాయుడు ఆదేశాల మేరకు,టిడిపి సీనియర్ నాయకులు ఉమాపతి నాయుడు ఆధ్వర్యంలో ఈరోజు బాబుజీపేట, హనుమాన్ నగర్, పెద్ద శక్తి గుడి పరిసర ప్రాంతాల్లోఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## కార్పొరేట్ల లాభాల కోసమే లేబర్ కోడ్లు



**పల్లె వెలుగు**
కార్పొరేట్ కంపెనీల లాభాల కోసమే కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్స్‌ను తీసుకొచ్చిందని సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్.నరసింగరావు అన్నారు. శనివారం స్థానిక కచేరిపేటలోని సుందర య్య భవన్‌లో సిఐటియు 18వ జాతీయ మహాసభ జయప్రదంగా నిర్వహించిన కార్యకర్తలకు అభినం దన సభ జరిగింది. ఈ సందర్భంగా ఫిబ్రవరి 12న దేశవ్యాప్త సమ్మె పోస్టర్‌ను సిఐటియు జాతీయ ఉపాధ్యక్షులు.

# చంద్రబాబు కుట్రలు బట్టబయలు-తిరుమల లడ్డూపై విషప్రచారం ఘోరాపచారం!

### పాప పరిహారార్థం శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో కాటసాని రామభూపాల్ రెడ్డి ప్రత్యేక పూజలు






**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**
రాజకీయ లబ్ధి కోసం తిరుమల లడ్డూ ప్రసాదంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేసిన విషప్రచారం ఒక పెద్ద కుట్ర అని, ఆ అబద్ధాల పునాదులు ఇప్పుడు సుప్రీంకోర్టు ఆదేశాలతో జరిగిన పరీక్షల్లో బద్దలయ్యాయని వైఎస్ఆర్సీపీ నంద్యాల జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే కాటసాని రామభూపాల్ రెడ్డి మండిపడ్డారు. కూటమి నాయకుల వైఖరి వల్ల భక్తుల మనోభావాలు దెబ్బతిన్నాయని, చంద్రబాబు చేసిన ఈ 'గోరాపచారం' వల్ల రాష్ట్ర ప్రజలకు ఎలాంటి కష్టం రాకూడదని ఆకాంక్షిస్తూ.. కల్లూరు అర్బన్ 36వ వార్డు వాసవినగర్-జంక్షన్ వద్ద ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఆయన శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కొబ్బరికాయలు కొట్టి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడిన కాటసాని రామభూపాల్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు: రాజకీయాల కోసం దేవుడిని వాడుకుంటారా?"ముఖ్యమంత్రి హోదాలో ఉండి చంద్రబాబు నాయుడు తిరుమల ప్రసాదంపై అవాస్తవాలు ప్రచారం చేయడం మహాపాతకం. కోట్లాది మంది భక్తులు ఆరాధించే వేంకటేశ్వర స్వామిని, పవిత్రమైన లడ్డూ ప్రసాదాన్ని రాజకీయ ఆయుధంగా మార్చుకోవడం ఆయన నీచ రాజకీయం. సెప్టెంబర్ 18న ఎటువంటి ఆధారాలు లేకుండా 'జంతువుల కొవ్వు కలిసింది' అని చేసిన ప్రకటన రాష్ట్ర ప్రతిష్టను, హిందూ మత గౌరవాన్ని మంటగలిపింది." అని ధ్వజమెత్తారు. నిజం గెలిచింది.. అబద్ధం ఓడిపోయింది!సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు చీణఐదీ, చీణ=× వంటి ప్రతిష్టాత్మక ల్యాబ్‌లు నిర్వహించిన పరీక్షల్లో నెయ్యిలో ఎలాంటి జంతువుల కొవ్వు లేదని తేలిపోయిందని కాటసాని గుర్తుచేశారు. "చంద్రబాబు హయాంలో వచ్చిన నెయ్యిపైనే ఆరోపణలు చేసి, మళ్ళీ ఆ నెయ్యిలోనే ఏమీ లేదని తేలడంతో చంద్రబాబు ముఖం ఎక్కడ పెట్టుకుంటారు? ఈ కుట్రకు చంద్రబాబు, పవన్ కళ్యాణ్ ఏం సమాధానం చెబుతారు?" అని ప్రశ్నించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: రాజకీయాల కోసం దేవుడిని కూడా వదలని చంద్రబాబు కుట్రల పట్ల ప్రజలు, భక్తులు జాగ్రత్తగా ఉండాలని ఆయన విజ్ఞప్తి చేశారు. చంద్రబాబు చేసిన తప్పుల వల్ల రాష్ట్రానికి కీడు జరగకూడదనే ఉద్దేశంతోనే తాము ఈ పాప పరిహార పూజలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ సిద్ధారెడ్డి రేణుక, వైఎస్ఆర్సీపీ కార్పొరేటర్లు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# కలెక్టరేట్‌లో 'ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక'

### ఉదయం 9:30 గంటల నుంచి వినతుల స్వీకరణ
### అర్జీల స్థితిగతుల కోసం '1100'కు కాల్ చేయండి
### జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి వెల్లడి




**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**
జిల్లా ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిర్వహించే 'ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక' (ాబఎశ్రీఅఐ +తీఅవఋఅఎవ =వఎతీవంయిశ్రీ ూఎర్‌వఎ) కార్యక్రమం ఫిబ్రవరి 2వ తేదీ సోమవారం జరగనుంది. కర్నూలు కలెక్టరేట్‌లోని సునయన ఆడిటోరియంలో ఉదయం 9:30 గంటల నుంచి ప్రజల నుంచి వినతులు స్వీకరించనున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అన్ని స్థాయిల్లోనూ నిర్వహణ: జిల్లా కేంద్రంతో పాటు అన్ని మండల కేంద్రాలు, మున్సిపల్ కార్యాలయాలు మరియు డివిజన్ స్థాయి కార్యాలయాల్లో కూడా ఈ కార్యక్రమం నిర్వహించబడుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆమె విజ్ఞప్తి చేశారు. అర్జీల సమాచారం కేవలం ఒక ఫోన్ కాల్‌తో..ప్రజలు సమర్పించిన అర్జీలు ఏ దశలో ఉన్నాయి? ఎప్పటికి పరిష్కారమవుతాయి? వంటి వివరాలను తెలుసుకోవడానికి ప్రభుత్వం ప్రత్యేక సౌకర్యం కల్పించిందని కలెక్టర్ తెలిపారు. అర్జీదారులు 1100 కాల్ సెంటర్ నంబర్‌కు ఫోన్ చేసి తమ ఫిర్యాదు స్థితిగతులను తెలుసుకోవచ్చని సూచించారు. అంతేకాకుండా, ప్రజలు తమ ఫిర్యాదులను స్వయంగా వీవవనిశీయిఎ.ఖజూ.స్రశీజ.అఅ వెబ్‌సైట్ ద్వారా కూడా ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవచ్చని కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి ఆ ప్రకటనలో వివరించారు.

# జిల్లాలో ఫిబ్రవరి మాసంలో 2,36,675 మందికి రూ.103.16 కోట్ల రూపాయల పెన్షన్లు పంపిణీ

### -ఫిబ్రవరి 1వ తేది ఆదివారం కావడంతో రాష్ట్ర ప్రభుత్వం, ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్లను ఒక రోజు ముందుగానే పంపిణీ చేస్తోంది
### -లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి పెన్షన్లను అందజేసిన జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి





**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**
ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకం కింద ఫిబ్రవరి మాసంలో జిల్లాలో అర్హులైన 2 లక్షల 36 వేల 675 మంది పెన్షన్ లబ్ధిదారులకు రూ.103.16 కోట్లు పంపిణీ చేయడం జరుగుతోందని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి పేర్కొన్నారు. శనివారం ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీలో భాగంగా స్థానిక కొత్తపేటలో షేక్ గౌసియా, షేక్ తహేర లకు వితంతువు పెన్షన్, పార్వతీ, అబ్దుల్ మజీద్ లకు వృద్ధాప్య పెన్షన్, పద్మావతి కు ఒంటరి మహిళల పెన్షన్ లను వారి ఇంటి వద్దకే వెళ్లి కలెక్టర్ అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఫిబ్రవరి 1వ తేది ఆదివారం కావడంతో రాష్ట్ర ప్రభుత్వం, ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్లను ఒక రోజు ముందుగానే పంపిణీ చేస్తోందన్నారు.. పెన్షన్ లను లబ్ధిదారులకు పంపిణీ చేస్తూ కలెక్టర్ వారి యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. పెన్షన్ ప్రతి నెల సరైన సమయానికి ఇంటి వద్దకే వచ్చి అందిస్తున్నారా, అని కలెక్టర్ లబ్ధిదారులను ఆరా తీశారు. ఇంటి వద్దకే వచ్చి పెన్షన్ అందిస్తున్నారని లబ్ధిదారులు తెలిపారు. కార్యక్రమంలో కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్, డిఆర్డిఎ పిడి రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు..

# జిల్లాలో బాల్య వివాహాల నిర్మూలన కు ప్రత్యేక కృషి

**-బాల్య వివాహాలు చట్ట రీత్యా నేరం**

**-జిల్లా మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ అధికారి పి. విజయ**

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో

జిల్లాలో బాల్య వివాహాల నిర్మూలన కు ప్రత్యేక కృషి చేస్తున్నట్లు జిల్లా మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ అధికారి పి. విజయ పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బాల్య వివాహ ముక్త భారత్ నవంబర్ 27 నుండి మార్చి 8వ తేదీ వరకు నిర్వర్తిస్తున్న వంద రోజుల ప్రణాళికలో లో భాగంగా ఖాజీ ల కు శనివారం వన్ టౌన్ లో మస్జీద్ నందు బాల్య వివాహ పై అవగాహనా చేసారు.ఈ



కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ అధికారి పి విజయ మాట్లాడుతూ బాల్య వివాహాలు చట్ట రీత్యా నేరం అని తెలిపారు.. బాల్య వివాహాలు జరిపితే, అమ్మాయిని తీసుకువెళ్లి, బాల సదనం లో ఉంచి, 18 ఏళ్లు నిండిన తర్వాతనే తల్లిదండ్రులకు అప్పగించడం జరుగుతుందన్నారు. బాల్య వివాహాలు చేస్తే పెళ్ళి చేసిన తల్లిదండ్రులకే కాదు, పెళ్ళిచూపులకు తీసుకువచ్చిన మధ్యవర్తితో మొదలుకుని పెళ్ళి చేసిన ఖాజీ ల కు,ఫంక్షన్ హాల్ ఓనర్, పెళ్లి కార్డులు ముద్రించిన ప్రచురణకర్త , పెళ్లికి వచ్చిన అతిథులు అందరూ కూడా చట్టప్రకారం శిక్షకు అర్హులే అని తెలిపారు. వయసులో బాల్యవివాహాలు చేస్తే లక్ష రూపాయలు జరిమాలతో పాటు రెండు సంవత్సరాల పాటు జైలు శిక్ ఉంటుందని , కావున అమ్మాయికి కచ్చితంగా 18 సంవత్సరాలు అబ్బాయికి 21 సంవత్సరాలు పూర్తి కావాలన్నారు. బాల్య వివాహాలను నివారించేందుకు ఈ కార్యక్రమంలో ఐ. విజయ కుమారి, వి. జ్యోత్న ప్రియాంక కేసు వర్కర్స్, వన్ స్టాప్ సెంటర్, జి. శ్రీనివాసులు మరియు హాఫిజ్ ంఎవుప సలీమ గౌస్, అల్ ఇండియా ఖాజీస్ ప్రెసిడెంట్ పాల్గొన్నారు.

# ప్రజల ప్రభుత్వమిది.. సంక్షేమమే మా లక్ష్యం: మంత్రి టి.జి. భరత్

మొదటి పేజీ తరువాయి



చేశారు. ఆత్మీయ పలకరింపు.. ఆప్యాయంగా పెన్షన్ అందజేత: మంత్రి టి.జి. భరత్ ఇంటింటికీ వెళ్లి లబ్ధిదారుల యోగక్షేమాలు విచారించారు. మాల శ్రీనివాసులు, చిన్న ఖాసీంలకు వికలాంగుల పెన్షన్లను, మీనాక్షి, నాగమణిలకు వితంతు పెన్షన్లను, మరికొందరికి వృద్ధాప్య, ఒంటరి మహిళా పెన్షన్లను అందజేశారు. ప్రభుత్వం ఏ విధంగా పనిచేస్తుందని మంత్రి ప్రశ్నించగా.. “టంచనుగా పెన్షన్ అందుతోందని, కూటమి ప్రభుత్వంలో చాలా సంతోషంగా ఉన్నామని“ లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేశారు. అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడుతూ కీలక అంశాలు వెల్లడించారు: ముందస్తు పంపిణీ: ఒకటో తేదీ సెలవు దినం కావడంతో, ప్రజలకు ఇబ్బంది కలగకూడదని ఒక రోజు ముందుగానే పెన్షన్లు పంపిణీ చేస్తున్నాం. భారీ పెంపు: గతంలో కంటే రూ. 1000 పెంచి వృద్ధులకు రూ. 4,000, వికలాంగులకు రూ. 6,000, మంచానికే పరిమితమైన వారికి రూ. 15,000 అందజేస్తున్నాం. దేశంలోనే అత్యధిక పెన్షన్ ఇస్తున్న ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్. దావోస్ పర్యటన విజయవంతం: వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్‌లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పెట్టుబడులకు ఎంత అనుకూలంగా ఉందో అంతర్జాతీయ వ్యాపారవేత్తలకు వివరించాం. దేశంలోనే ఏపీ అభివృద్ధిలో అగ్రగామిగా నిలుస్తుందనే నమ్మకం ఉందని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో కర్నూలు డిప్యూటీ మున్సిపల్ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, సచివాలయ సిబ్బంది మరియు స్థానిక కూటమి నాయకులు పాల్గొన్నారు.

# పేద ప్రజలకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ







**-గ్రామ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు.**

**-రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్.ఎం.డి. ఫరూక్.**

పల్లె వెలుగు నంద్యాల గోస్పాడు.

రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా వివిధ రకాల పెన్షన్లను పెద్ద ఎత్తున పంపిణీ చేస్తోందని రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి శ్రీ ఎన్.ఎం.డి. ఫరూక్ తెలిపారు. శనివారం నంద్యాల జిల్లా గోస్పాడు మండలం జిల్లెల్ల గ్రామంలో జిల్లా కలెక్టర్ శ్రీమతి జి. రాజకుమారి గణియా తో కలిసి మంత్రి ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కొల్లా బత్తుల కార్తీక్ డిఆర్డిఏ ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీధర్ రెడ్డి సంబంధిత అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్.ఎం.డి. ఫరూక్ మాట్లాడుతూ భారతదేశంలో ఎక్కడా లేనివిధంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతినెల 1వ తేదీననే వివిధ కేటగిరీల కింద పెన్షన్ల మొత్తాలను లబ్ధిదారుల ఇంటి వద్దకే అందజేస్తోందని అన్నారు. ఒకటో తేది ఆదివారం లేదా ప్రభుత్వ సెలవు దినమైతే, ఒక రోజు ముందుగానే పెన్షన్లను పంపిణీ చేయడం జరుగుతోందని తెలిపారు. వృద్ధులు, వికలాంగులు, వితంతువులు తదితర వర్గాలకు నెలకు రూ.4,000, రూ.6,000, రూ.10,000 చొప్పున పెన్షన్లు నిరంతరాయంగా అందిస్తున్నామని పేర్కొన్నారు. గ్రామాల్లో ఉన్న సమస్యలకు సంబంధించిన దరఖాస్తులను ప్రత్యక్షంగా స్వీకరించి, వాటి పరిష్కారానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి తెలిపారు. జిల్లెల్ల గ్రామంలో తాగునీటి సమస్య, చెరువు పునరుద్ధరణ అంశాలపై ప్రత్యేక దృష్టి సారించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. రజకులు ఇబ్బంది పడకుండా చెరువుకు సంబంధించిన సమస్యలను సమగ్రంగా పరిష్కరిస్తామని అన్నారు. అలాగే రోడ్ల విస్తరణలో భాగంగా నిర్మాణాలు కోల్పోయిన వారికి పునరావాసం కల్పించడంతో పాటు నష్ట పరిహారం కూడా అందించేందుకు చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. గ్రామ అభివృద్ధికి అధికారులు, ప్రజలు కలిసికట్టుగా పనిచేయాలని గ్రామ పెద్దలను కోరారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు నిజమైన లబ్ధిదారులకు చేరేలా అధికారులు నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల ద్వారా పేద కుటుంబాలకు ఆర్థిక భరోసా లభిస్తోందని అన్నారు. గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పన, తాగునీటి సమస్య పరిష్కారం, చెరువుల అభివృద్ధి వంటి అంశాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని చెప్పారు. ప్రజల నుంచి వచ్చిన సమస్యలను సంబంధిత శాఖల ద్వారా సమీక్షించి త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ చేసిన 38 వార్డు ఇంచార్జ్ తాటికొండ బుగ్గ రాముడు

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.



అర్హులైన ప్రతి ఒక్కరికి పింఛన్లు అందజేస్తున్న కూటమి ప్రభుత్వం. మంత్రి నంద్యాల ఎమ్మెల్యే ఎన్ ఎం డి.ఫరూక్, ఎన్ ఎం డి ఫిరోజ్, ఎన్ ఎం డి. ఫయాజ్ ఆదేశాలతో 38వ వార్డు లో చేపట్టిన ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమం.నంద్యాల నియోజకవర్గంలో శనివారం అనగా ఈరోజు ఉదయం మంత్రి ఎన్ఎండి.ఫరుక్, ఎన్ ఎం డి.ఫిరోజ్, ఎన్ ఎం డి . ఫయాజ్ ఆదేశాల ప్రకారం ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని 38 వార్డు వై.యస్.ఆర్ నగర్ నందు ఇంచార్జ్ టిడిపి సీనియర్ నాయకులు తాటికొండ బుగ్గ రాముడు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నంద్యాల పట్టణంలో 38వ వార్డు వై.యస్.ఆర్ నగర్ సచివాలయ సిబ్బందితో కలిసి పింఛన్ల పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరిగింది 30 సంవత్సరాల లో మొట్టమొదటిసారిగా ఒక్కరోజులో నే రాష్ట్రవ్యాప్తంగా 65 లక్షల మందికి 2730 కోట్ల పింఛన్ల మొత్తాన్ని అవ్వ తాతలకు పంపిణీ చేసి, వారిచేత శభాష్ అనిపించుకున్న ఘనత ఒక్క చంద్రబాబు నాయుడు కే దక్కుతుందని ఈ సందర్భంగా తెలియజేశారు. వై.యస్.ఆర్ నగర్ లో భర్త చనిపోతే ఒక్క నెలలోనే భార్య బలగొల్ల ఎల్లమ్మ కు కొత్త పెన్షన్ మంజూరు చేయడం జరిగింది అని ఆయన అన్నారు.1వ తేదీన ఆదివారం కావడం వలన 31వ తేదీన అనగా ఒకరోజు ముందుగా పెన్షన్ పంపిణీ చేయడం ఈ ఘనత కేవలం ఒక చంద్రబాబు నాయుడు కే సాధ్యమని చంద్రబాబు నాయుడు కి మరియు టిడిపి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. 200 పెన్షన్ నుండి 2000లకు 2000 నుంచి 4 వేలకు పెన్షన్లు మంజూరు చేసి అవ్వ తాతలకు,వికలాంగులకు, వితంతువులకు, ఒంటరి మహిళలకు నేనున్నానంటూ భరోసా ఇచ్చి అందరితో శభాష్ అనిపించుకున్న ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కె దక్కుతుంది అని తెలియజేశారు. అనంత ఈ కార్యక్రమంలో జిల్లా సెక్రటరీ సౌభాగ్యవతి,హిమామ్ హుస్సేన్, తదితర 38 వార్డు టిడిపి నాయకులు సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా పెన్షన్ల పంపిణీ: ఇంటింటికీ వెళ్లి ఆశీర్వాదం తీసుకున్న కూటమి నాయకులు

**బీజేపీ నాయకత్వంలో 19వ వార్డులో పంపిణీ కార్యక్రమం**



పల్లె వెలుగు కర్నూలు బ్యూరో

కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమం శనివారం కల్లూరు అర్బన్ పరిధిలోని 19వ వార్డులో ఉత్సాహంగా సాగింది. భారతీయ జనతా పార్టీ నాయకుల ఆధ్వర్యంలో వృద్ధులు, వితంతువులు మరియు వికలాంగులకు వారి ఇంటి వద్దకే వెళ్లి పెన్షన్లను అందజేశారు. ఈ సందర్భంగా కల్లూరు అర్బన్-2 బీజేపీ ప్రధాన కార్యదర్శి ఉలిందకొండ రవి మాట్లాడుతూ.. నిరుపేదల సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని, లబ్ధిదారులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పారదర్శకంగా పెన్షన్లు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. పెన్షన్ అందుకున్న వృద్ధులు ప్రభుత్వం అందిస్తున్న సాయం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శి కట్టుబడి రఘునాథ్, సచివాలయ వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్ (ఔజూా) స్రవంతి, సచివాలయ సిబ్బంది మరియు ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# వైభవంగా పెన్షన్ల పంపిణీ: ఇంటింటికీ వెళ్లి ఆశీర్వాదం తీసుకున్న కూటమి నాయకులు

**బీజేపీ నాయకత్వంలో 19వ వార్డులో పంపిణీ కార్యక్రమం**



పల్లె వెలుగు కర్నూలు బ్యూరో

కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమం శనివారం కల్లూరు అర్బన్ పరిధిలోని 19వ వార్డులో ఉత్సాహంగా సాగింది. భారతీయ జనతా పార్టీ నాయకుల ఆధ్వర్యంలో వృద్ధులు, వితంతువులు మరియు వికలాంగులకు వారి ఇంటి వద్దకే వెళ్లి పెన్షన్లను అందజేశారు.(ఈ సందర్భంగా కల్లూరు అర్బన్-2 బీజేపీ ప్రధాన కార్యదర్శి ఉలిందకొండ రవి మాట్లాడుతూ.. నిరుపేదల సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని, లబ్ధిదారులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పారదర్శకంగా పెన్షన్లు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. పెన్షన్ అందుకున్న వృద్ధులు ప్రభుత్వం అందిస్తున్న సాయం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శి కట్టుబడి రఘునాథ్, సచివాలయ వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్ స్రవంతి, సచివాలయ సిబ్బంది మరియు ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# ఆటోలు అధిక లోడుతో వెళితే చర్యలు తప్పవు.

**ట్రాఫిక్ పై వాహనదారులకు అవగాహన కార్యక్రమం ట్రాఫిక్ సిఐ చాంద్ బాషా.**




పల్లె వెలుగు నంద్యాల క్రైమ్.



ఆటోవాలా అధిక లోడుతో వెళితే చర్యలు తప్పవని ట్రాఫిక్ సిఐ చాంద్ భాషా హెచ్చరించారు. నంద్యాల పట్టణంలో ట్రాఫిక్ పై వాహనదారులకు ట్రాఫిక్ సీఐ చాంద్ భాషా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పట్టణములోని చాప రేవుల రోడ్డులో ఆటో డ్రైవర్ ఆటోలో అధికమించి ఆటోలో కూలీలను ఎక్కించుకొని వెళుతుండగా ట్రాఫిక్ సిఐ చాంద్ బాషా ఆటోను, ఆటో డ్రైవర్ను ఆధీనంలోకి తీసుకొని ఆటోలో ఉన్న కూలీలను కిందికి దించి కూలీలకు, ఆటో డ్రైవర్ కు అధిక లోడు వల్ల జరిగే ప్రాణ నష్టాలను గురించి ప్రజలకు, ఆటో డ్రైవర్ కు తెలియపరిచారు. 6 మంది ఎక్కవలసిన ఆటోలో ఏకముగా అదిగా లోడుతో 19 మంది వెళితే ఆటోకు జరగరాని ప్రమాదం జరుగుతే కూలీలు ప్రాణాలు కోల్పోవాల్సి వస్తుందని అన్నారు. ఆటోడ్రైవర్ పై కేసు నమోదు చేసి ఆటోను ట్రాఫిక్ స్టేషన్కు తరలించారు.

పల్లె వెలుగు
తెలుగు జాతీయ దిన పత్రిక
అవినీతిపై నిఘా
RNI-APTEL/2012/46499
ఆదివారం 01-02-2026

## సీనియర్ జర్నలిస్ట్ శ్రీనివాసులుకు పరామర్శ

**మాజీ ఎమ్మెల్యే శిల్పా రవి రెడ్డి, ఎమ్మెల్సీ ఇషాక్ బాషా**





**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**
నంద్యాల పట్టణం ప్రజాశక్తి సీనియర్ రిపోర్టర్ మరియు అక్రిడేషన్ కమిటీ సభ్యులు శ్రీనివాసులు గుండె సమస్యతో బాధపడుతూ ఇండస్ హాస్పిటల్ నందు చికిత్స పొందుతున్న విషయాన్ని తెలుసుకుని నంద్యాల మాజీ శాసనసభ్యులు శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి, మరియు ఎమ్మెల్సీ బాషా, వైసిపి రాష్ట్ర కార్యదర్శి దేశం సుధాకర్ రెడ్డి, వైసీపీ జిల్లా మేధావుల సంఘం అధ్యక్షుడు రసూల్ ఆజాద్ వెళ్లి పరామర్శించారు. అలాగే డాక్టర్ క్రాంతి చైతన్య తో మాట్లాడి శ్రీనివాసులు కి మంచి వైద్యం అందించాలని మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి కోరారు వారి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి అన్ని విధాల అండగా ఉంటామని తెలిపారు.

## మహానందీశ్వరుడి హుండీ ఆదాయం రూ.37.47 లక్షలు



**మహానంది, పల్లె వెలుగు**
మహానంది పుణ్యక్షేత్రంలో 36 రోజులకు గానూ భక్తులు సమర్పించిన హుండీ కానుకలను శనివారం లెక్కించారు. దేవస్థానానికి మొత్తం రూ.37,47,126 లక్షల ఆదాయం వచ్చినట్లు ఈవో ఎన్.శ్రీనివాసరెడ్డి తెలిపారు. ప్రధాన ఆలయాల ద్వారా రూ.36,97,920, అన్నప్రసాదం హుండీ ద్వారా రూ.32,511, గోసంరక్షణకు రూ.16,695 వేలు లభించినట్లు ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా యూఎస్ఏ-1డాలర్-1 యూఎస్ఏ-5 డాలర్-1 భూటాన్-20 వచ్చాయన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారి ఎస్ .మోహన్, ఆలయ అధికారులు, సిబ్బంది, సేవకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఫిబ్రవరి 2 నుండి ఆధార్ స్పెషల్ క్యాంపులు

**బండి ఆత్మకూరు పల్లె వెలుగు జనవరి 31 :**
బండి ఆత్మకూరు మండలంలో ఫిబ్రవరి 2వ తేదీ నుండి ఆధార్ స్పెషల్ క్యాంపులు నిర్వహించనున్నట్లు బండి ఆత్మకూరు ఎంపీడీవో గాయత్రి శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఫిబ్రవరి 2 నుండి 6వ తేదీ వరకు 16 నుండి 20 తేది వరకు స్పెషల్ క్యాంపులను నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. గతంలో ఆధార్ స్పెషల్ క్యాంపులలో బయోమెట్రిక్ విధానాన్ని నమోదు చేసుకొని వారికి ప్రత్యేకంగా మండలంలోని పాఠశాలలతో పాటు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కూడా క్యాంపులను నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఫిబ్రవరి 2న కడమల కాలవలోనూ మూడు నాలుగు తేదీలలో బండి ఆత్మకూరులోనూ, ఐదున సంత జూటూరులోనూ, 6న లింగాపురం గ్రామంలో క్యాంపులను నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఫిబ్రవరి 16న నారాయణపురం లోను, 17న పెద్దదేవలాపురంలోనూ, 18 న పరమటూరులోనూ, 19 ఎర్రగుంట్లలోనూ, 20న ఏకోదూరు గ్రామంలో క్యాంపులను నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు.

## సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకోవాలి

**-సీనియర్ సివిల్ జడ్జి కె.కృష్ణసత్యలత**



**పల్లె వెలుగు**
బాలబాలికలు సాంకేతిక పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకోవాలని, సోషల్ మీడియా పట్ల సరియైన అవగాహన కలిగి ఉండాలే తప్ప దాని వల్ల ఇబ్బందులు కొని తెచ్చుకోకూడదని సీనియర్ సివిల్ జడ్జి కె.కృష్ణసత్యలత అన్నారు. శనివారం స్థానిక ఎస్‌బిఎస్ పురపాలక సంఘ ఓరియంటల్ హైస్కూల్‌లో చైర్మెన్, నాల్గవ అదనపు జిల్లా జడ్జి డి.సత్యవతి ఆదేశాల మేరకు వీధి బాలల దినోత్సవం సందర్భంగా చట్టాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో లేబర్ ఆఫీసర్ కె.శర్మ, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ పి.మహాలక్ష్మీ, రిటైర్డ్ కాలేజ్ ప్రిన్సిపల్ సంకు మనోరమ, న్యాయవాదులు కౌరు వెంకటేశ్వర్లు, కామన మునిస్వామి పాల్గొన్నారు.

# అంతర్జాతీయ రేటింగ్ చెస్ టోర్నమెంట్ పోస్టర్స్ ఆవిష్కరించిన మంత్రి ఫరూక్

**చదరంగానికి బాలలలో ప్రాచుర్యం పెరిగింది: మంత్రి ఫరూక్.**
**నంద్యాలలో ఫిబ్రవరి 21,22వ తేదీలలో టోర్నమెంట్.**
**నంద్యాల జిల్లా చెస్ సంఘం నిర్వహణలో వేదిక: రామకృష్ణ పి.జి.కాలేజీ ప్రాంగణం.**
**3 లక్షల రూపాయల నగదు బహుమతులు.**

**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో**
ఆల్ ఇండియా చెస్ ఫెడరేషన్,ఆంధ్ర చెస్ అసోసియేషన్ ల ఆధ్వర్యంలో,నంద్యాల జిల్లా చెస్ సంఘం నిర్వహణలో ఫిబ్రవరి 21,22వ తేదీలలో నంద్యాల ఎస్.బి.ఐ కాలనీలో ఉన్న శ్రీ రామకృష్ణ డిగ్రీ,పీజీ కళాశాల ప్రాంగణంలో నిర్వహించనున్న ఇంటర్నేషనల్ ఫీడే రేటింగ్ ఓపెన్ రాపిడ్ చెస్ టోర్నమెంట్ పోటీ వివరాలతో కూడిన పోస్టర్స్ ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ,మైనారిటీ సంక్షేమ శాఖల మంత్రి ఎన్.ఎం.డి. ఫరూక్ నంద్యాలలో మంత్రి క్యాంప్ కార్యాలయంలో ఆవిష్కరించారు. నంద్యాల జిల్లా చెస్ సంఘం అధ్యక్షులు డా.జి.రవికృష్ణ,కార్యదర్శి రామసుబ్బారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మంత్రి ఫరూక్ మాట్లాడుతూ చదరంగం క్రీడ పట్ల బాలలలో ఇటీవల ఆసక్తి పెరిగిందని అన్నారు. నంద్యాలలో మొట్టమొదటిసారిగా అంతర్జాతీయ ఫీడే రేటింగ్ ఓపెన్ రాపిడ్ చెస్ టోర్నమెంట్ నిర్వహించడం అభినందనీయమన్నారు. నంద్యాల జిల్లా చెస్ సంఘం చదరంగం క్రీడ అభివృద్ధి కోసం చేస్తున్న కృషి ప్రశంసనీయమన్నారు. జిల్లా చెస్ సంఘం అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ ప్రథమ బహుమతి 30 వేల రూపాయలు,ద్వితీయ బహుమతి 20 వేల రూపాయలు,తృతీయ బహుమతి 15 వేల రూపాయలు కలిపి మొత్తం మూడు లక్షల రూపాయల నగదు బహుమతులతో పాటు వివిధ విభాగాలలో విజేతలకు ట్రోఫీలను, పతకాలను అందజేయడం జరుగుతుందన్నారు. ఫిబ్రవరి 15వ తేదీ లోపు పాల్గొనదలచిన క్రీడాకారులు ఢఢఢ.ఖజూఎష్ట్రవం.శీతీస్త్ర లో పేర్లు నమోదు చేసుకోవల్సి ఉంటుందని,అంతర్జాతీయ ఫిడే రేటింగ్ మెరుగుపరచుకోవడానికి, రేటింగ్ లేని క్రీడాకారులు కొత్తగా రేటింగ్ తెచ్చుకోవడానికి ఈ టోర్నమెంట్ ఉపకరిస్తుందని అన్నారు. ఈ సదవకాశాన్ని చెస్ క్రీడాకారులందరూ సద్వినియోగం చేసుకోవల్సిందిగా కోరారు. జిల్లా చెస్ సంఘం కార్యదర్శి



రామసుబ్బారెడ్డి మాట్లాడుతూ ఈ టోర్నమెంట్ లో పాల్గొనదలచిన క్రీడాకారులు ఆల్ ఇండియా చెస్ ఫెడరేషన్ సభ్యత్వం కలిగి ఉండాలని,సభ్యత్వం ఉన్నవారు 2025-26 వ సంవత్సరానికి సభ్యత్వం రెన్యువల్ చేసుకోవలసి ఉంటుందని తెలిపారు.కొత్తగా ఆల్ ఇండియా చెస్ ఫెడరేషన్ సభ్యత్వం చేసుకోవాలనుకునే వారు బాలాజీ కాంప్లెక్స్ లోని కళారాధన కార్యాలయం పై అంతస్తులు ఉన్న చెస్ అకాడమీలో సాయంత్రం ఐదు నుండి ఏడు గంటల మధ్యలో సంప్రదించాలని సూచించారు. ఇతర వివరాలను 9010451585 ఫోన్ నెంబర్ లో తెలుసుకోవచ్చన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా చెస్ సంఘం సంయుక్త కార్యదర్శి రాజా రమేష్ చక్రవర్తి, ఎన్.ఆర్.జి.చెస్ అకాడమీ ఉపాధ్యక్షులు జనార్ధన రెడ్డి పాల్గొన్నారు.

# శిరివెళ్లలో గంజాయి అక్రమ రవాణాపై పోలీసుల దాడి

**-5 మంది అరెస్టు, 6 కిలోల గంజాయి స్వాధీనం.**

**పల్లె వెలుగు నంద్యాల క్రైమ్.**
నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షెరాన్ ఐపీఎస్ మరియు అడిషనల్ ఎస్పీ యుగంధర్ బాబు ఆదేశాల మేరకు , ఆళ్లగడ్డ డి ఎస్ పి కె.ప్రమోద్ గారి సూచన మేరకు శిరివెళ్ల సర్కిల్ సిఐ రాము ఆద్వర్యంలో, గంజాయి అక్రమ రవాణాపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయబడింది.ఈ క్రమంలో, శిరివెళ్ల పోలీస్ స్టేషన్ ఇన్‌చార్జ్ ఎస్ఐ జయప్ప కి అందిన ముందస్తు సమాచారం ప్రకారం, శిరివెళ్ల మండలం బోయిలకుంట్ల గ్రామానికి చెందిన జింకల మద్దిలేటి (ఎ1) వద్దకు, తూర్పు గోదావరి జిల్లాకు చెందిన కోడూరు శ్రీనివాసు (ఎ2) గంజాయి తీసుకొని బోయిలకుంట్ల గ్రామ సమీపంలో ఉన్న కాశిరెడ్డినాయన ఆశ్రమం వద్దకు వస్తాడని తెలిసింది.దీంతో 30.01.2026 తేదీ సాయంత్రం 4.00 గంటల సమయంలో, శిరివెళ్ల పోలీస్ స్టేషన్ ఇన్‌చార్జ్ ఎస్ఐ జయప్ప గారు మరియు వారి సిబ్బంది కలిసి బోయిలకుంట్ల గ్రామ సమీపంలోని కాశిరెడ్డినాయన ఆశ్రమం వద్దకు వెళ్లారు. అక్కడ ఐదుగురు వ్యక్తులు గంజాయిని ప్యాక్ చేసి అక్రమంగా రవాణా చేసేందుకు సిద్ధంగా మాట్లాడుకుంటూ ఉండగా, వారిని పట్టుకొని తనిఖీ చేయగా,జింకల మద్దిలేటి (ఎ1) వద్ద నుండి 2 కిలోల గంజాయి కోడూరు శ్రీనివాసు (ఎ2) వద్ద నుండి 1 కిలో గంజాయి. దండబోయిన గురుస్వామి (ఎ3) వద్ద నుండి 1 కిలో గంజాయి. షేక్ అబ్దుల్ నబీ (ఎ4) వద్ద నుండి 1 కిలో గంజాయి. మొఘల్ గఫార్ భేగ్ (ఎ5) వద్ద నుండి 1 కిలో గంజాయి. కలిపి మొత్తం 6 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకొని, అదే రోజు సాయంత్రం 6.30 గంటల సమయంలో ఐదుగురు ముద్దాయిలను అరెస్టు చేయడమైంది. విచారణలో ఎ1 జింకల మద్దిలేటి పై ఇప్పటికే కృష్ణా జిల్లా అవనిగడ్డ పి.ఎస్., ఢిల్లీ, నంద్యాల జిల్లా



మహానంది పి.ఎస్., నంద్యాల తాలూకా యూపీఎస్లలో కలిపి మొత్తం 4 గంజాయి కేసులు నమోదై ఉన్నట్లు తెలిసింది. ఇతనిపై రోడీ షీట్ మరియు సస్పెక్ట్ షీట్ కూడా ఉంది. గతంలో ఇతడు ఒరిస్సా నుండి గంజాయి తెచ్చేవాడు. ఆ క్రమంలో తూర్పు గోదావరి జిల్లాకు చెందిన కోడూరు శ్రీనివాసు పరిచయం అయ్యాడు. ప్రస్తుతం అదే పరిచయంతో, కోడూరు శ్రీనివాసు ద్వారా ఒరిస్సా నుండి గంజాయి సరఫరా చేసుకుంటున్నట్లు విచారణలో వెల్లడైంది. ఈ సందర్భంగా ఆళ్లగడ్డ డీఎస్పీ శ్రీ కె. ప్రమోద్ , ఆళ్లగడ్డ సబ్ డివిజన్ పరిధిలో గంజాయి అక్రమ రవాణా కు పాల్పడిన వారిపై , రౌడీ షీటర్లు మరియు అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కచ్చితంగా కఠిన చర్యలు తీసుకొని జైలుకు పంపిస్తామని హెచ్చరించారు.

# హజ్ 2026 కోసం హజ్ కమిటీ ఆఫ్ ఇండియా చేపట్టిన “స్మార్ట్ వాచ్‌ల పంపిణీ“

**-పథకాన్ని ఆంధ్రప్రదేశ్‌లో కూడా అమలు చేయాలని డిమాండ్ చేసిన ఆల్ మేవా ఏపీ.**

**పల్లె వెలుగు నంద్యాల రూరల్.**
ఆల్ మైనారిటీ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ (ఆల్ మేవా ఏపీ ) రాష్ట్ర అధ్యక్షులు సయ్యద్ ఇమ్రాన్ పాషా, జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ముహమ్మద్ ఫరూక్, షేక్ మహమ్మద్ గౌస్ మరియు రాష్ట్రగౌరవాధ్యక్షులు ఎస్. మహమ్మద్ అబులైస్ అధ్యక్షతన, స్థానిక సలీం నగర్ కార్యాలయం లో జరిగిన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, “హజ్ 2026 (1447 హిజ్రీ) కోసం హజ్ కమిటీ ఆఫ్ ఇండియా (ఎజశీ×) చేపట్టిన హజ్ సువిధా స్మార్ట్ వాచ్/రిస్ట్‌బ్యాండ్ పథకాన్ని ఆంధ్రప్రదేశ్‌లోని హజ్ యాత్రికులకు కూడా అందుబాటులో ఉంచాలని కోరారు.హజ్ కమిటీ ఆఫ్ ఇండియా ఈ సంవత్సరం సుమారు 1.25 లక్షల మంది భారతీయ హజ్ యాత్రికులకు (ప్రత్యేకించి హజ్ కమిటీ ద్వారా వెళ్లే 1,22,518 మందికి) ఈ స్మార్ట్ వాచ్‌లను ఉచితంగా పంపిణీ చేస్తోంది. ఇవి హజ్ సువిధా యాప్‌తో ఇంటిగ్రేట్ అయి ఉంటాయి. ఈ డివైస్‌లలో ఉన్న ముఖ్య ఫీచర్లు: రియల్-టైమ్ జిపిఎస్ లొకేషన్ ట్రాకింగ్, పెడోమీటర్ (అడుగుల లెక్క), ఎస్ ఓ ఎస్ ఎమర్జెన్సీ అలర్ట్ బటన్, కిబ్లా కంపాస్, ప్రార్థనా సమయాలు (ప్రే టైమింగ్స్), ఆరోగ్య పరామితుల ట్రాకింగ్ (హార్ట్ రేట్ మొదలైనవి) సౌదీ అరేబియాలో 60 రోజుల వరకు చెల్లే 1 జిబి ప్రీ-లోడెడ్ ఐ ఓ టి సిమ్ /ఈ సిమ్, ఈ స్మార్ట్ వాచ్‌లు ముఖ్యంగా వృద్ధ హాజీలకు (హజ్ యాత్రికులలో ఎక్కువ మంది సీనియర్ సిటిజన్స్) చాలా ఉపయోగకరంగా ఉంటాయి. స్మార్ట్‌ఫోన్ ఉపయోగించడం కష్టమైన వారికి ఇది సులభమైన, చేతికి ధరించే డివైస్‌గా సహాయపడుతుంది. మీనా, అరఫాత్ వంటి రద్దీ ప్రదేశాల్లో తప్పిపోకుండా, ఆరోగ్య సమస్యలు (డీహైడ్రేషన్, హీట్ స్ట్రోక్) త్వరగా గుర్తించి సహాయం అందించడం, అత్యవసర సమయాల్లో తక్షణ సహాయం పొందడం వంటి ప్రయోజనాలు ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్ నుండి ప్రతి సంవత్సరం అనేక మంది ముస్లిం భక్తులు హజ్ యాత్రకు వెళ్తున్నారు. కేంద్ర హజ్ కమిటీ




జాతీయ స్థాయిలో ఈ పథకాన్ని అమలు చేస్తున్నప్పటికీ, రాష్ట్ర ప్రభుత్వం మైనారిటీ వెల్ఫేర్ శాఖ ద్వారా రాష్ట్ర స్థాయిలో అదనపు సహకారం లేదా పథకం రూపొందించి ఆంధ్రప్రదేశ్ హజ్ యాత్రికులకు ఈ స్మార్ట్ వాచ్‌లను అందుబాటులో ఉంచాలని ఆల్ మేవా ఏపీ విజ్ఞప్తి చేసింది. ఇది హజ్ యాత్రికుల సురక్ష, సౌకర్యం, ఆధ్యాత్మిక అనుభవాన్ని మెరుగుపరచడంతో పాటు మైనారిటీ సంక్షేమానికి ప్రభుత్వం చూపుతున్న నిబద్ధతకు అనుగుణంగా ఉంటుంది. రాష్ట్ర ప్రభుత్వం ఈ ప్రతిపాదనను సానుకూలంగా పరిశీలించి త్వరగా చర్యలు తీసుకోవాలని ఆల్ మేవా ఏపీ ఆశిస్తోంది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ బాడీ మెంబర్లు ం మహమ్మద్ రఫీ, మోమిన్ సైఫుల్ల. మాలిక్ బేగ్, నబి రసూల్, అమీరుద్దీన్ గార్లు మరియు జిల్లా ఎగ్జిక్యూటివ్ బాడీ మెంబర్లు మహమ్మద్ గౌస్, అబిద్ అహమ్మద్, ఖాజా హుస్సేన్, జైనుల్ అబిదిన్, నౌమాన్ బాషా, షేక్షా వలి,కరీముల్లా, జాకీర్ బాషా,మునీర్ అహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

# నంద్యాలలో మయూరి హెచ్ పి పెట్రోల్ ఫిల్లింగ్ స్టేషన్‌ను ప్రారంభించిన మంత్రి ఎన్ఎండి ఫరూక్







**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో**

నంద్యాల పట్టణం వీసీ కాలనీకి చెందిన మయూరి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో, టాటా మోటార్స్ సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన మయూరి హెచ్ పి పెట్రోల్ ఫిల్లింగ్ స్టేషన్ ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రి ఎన్ఎండి ఫరూక్ ముఖ్య అతిథిగా హాజరై, తన చేతులమీదుగా పెట్రోల్ ఫిల్లింగ్ స్టేషన్‌ను ప్రారంభించారు. ఈ సంస్థ ద్వారా నాణ్యమైన ఇందనాన్ని అందిస్తూ నంద్యాల ప్రజలకు మెరుగైన సేవలతో పాటు స్థానికులకు ఉపాధి కల్పించడాన్ని అభినందిస్తూ, మయూరి వెంకటేశ్వర్లు కి మరియు వారి కుటుంబ సభ్యులను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫిల్లింగ్ స్టేషన్ సిబ్బంది, తెలుగుదేశం పార్టీ నాయకులు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే చరితరెడ్డి





**-అవ్వ తాతల కళ్ళలో ఆనందం చూడడమే కూటమి ముఖ్య ఉద్దేశం..**

**గడివేముల పల్లె వెలుగు దినపత్రిక.**

నంద్యాల జిల్లా గడివేముల మండలంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కార్యక్రమంలో పాణ్యం నియోజకవర్గ ఎమ్మెల్యే ( నంద్యాల జిల్లా అధ్యక్షురాలు) శ్రీమతి గౌరు చరిత రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరు కాగా ఆమెకు మండల టిడిపి కూటమి నాయకులు అపూర్వ స్వాగతం పలికరు. అనంతరం గ్రామంలోని ప్రతి ఇంటికి తిరుగుతూ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు చేపట్టిన కార్యక్రమాలను భాగంగా ఇచ్చిన హామీ ని సూపర్ సిక్స్ పేదవారికి ఒకటో తేదీ ఆదివారం అనగా అంతకు ముందు రోజు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ అందించడం యొక్క కూటమి ప్రభుత్వం యొక్క ముఖ్య ఉద్దేశం అవ్వ తాతలకు ఒకరోజు పెన్షన్ ముందుగానే ఇవ్వడంతో వారి కళ్ళలో ఆనందము కనిపిస్తున్నది. ఇది మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,లోకేష్,పవన్ కళ్యాణ్ గారికి మాత్రమే సాధ్యమవుతుంది,అటువంటి పరిపాలన అందిస్తున్న ఈ కూటమి ప్రభుత్వానికి ప్రజలు ఎప్పుడు రుణపడి ఉంటారని తెలుపుతూ పెన్షన్ పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ పంట దిలీప్ కుమార్ రెడ్డి, సహకారం సంఘం అధ్యక్షులు దేశం సత్యనారాయణ, మాజీ మండల అధ్యక్షులు వంగల శ్రీనివాస్ రెడ్డి, టిడిపి సీనియర్ నాయకులు సీతారాం రెడ్డి, రమణ రెడ్డి,షణ్ముఖ రెడ్డి,మురళీధర్ రెడ్డి, బొల్లవరం సుభద్రమ్మ, జయన్న,గణేష్ రెడ్డి, వెంకటరామిరెడ్డి, కూటమి నేతలు ధరణి చంద్రమోహన్ (జనసేన మండల ప్రెసిడెంట్ ) జనసేన నాయకులు నాగేశ్వర్ రెడ్డి,పుల్లారెడ్డి,ఫరూక్,రఫీ, అశోక్,వెంకటేశ్వర్లు, సచివాలయ సిబ్బంది మండల అధికారులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# శుద్ధి సంప్రోక్షణ కార్యక్రమం







**భక్తుల మనోభావాల పరిరక్షణ కోసం.**
**వెంకటేశ్వర స్వామి ఆలయం**
**ఆలయంలో ప్రత్యేక పూజలు.**

**ఆదోని (పల్లె వెలుగు):**

భక్తుల మనోభావాల పరిరక్షణ కోసం ఆదోనిలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శుద్ధిసంప్రోక్షణ కార్యక్రమం. తిరుపతి లడ్డూ కల్తీ అంశంపై ఆదోనిలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం శు ద్ధి, సంప్రోక్షణ కార్యక్రమం నిర్వహించారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆదోని మాజీ శాసనసభ్యులు, పార్టీ ఇంచార్జీ శ్రీ వై. సాయిప్రసాద్ రెడ్డి నేతృత్వంలో 18వ వార్డు ఇంద్రనగర్‌లోని శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో ఈ కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో చేపట్టారు. ఈ సందర్భంగా సాయిప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ, అసలు జరగని లడ్డూ కల్తీ అంశాన్ని కావాలనే సృష్టించి ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని కూటమి ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. భక్తుల పవిత్ర భావాలను దెబ్బతీసేలా ప్రభుత్వం వ్యవహరిస్తోందని, ఇది అత్యంత దురదృష్టకరమని పేర్కొన్నారు. 2024 సెప్టెంబరు 18న జరిగిన కూటమి ఎమ్మెల్యేల సమావేశంలో ముఖ్యమంత్రి హోదాలో ఉండి చంద్రబాబు నాయుడు చేసిన వ్యాఖ్యలు అత్యంత బాధ్యతారాహిత్యంగా ఉన్నాయని అన్నారు. ఆధారాలు లేకుండా “తిరుమల లడ్డూలో జంతువుల కొవ్వు కలిసింది” అంటూ చేసిన ప్రకటనతోనే ఈ విష ప్రచారానికి బీజం పడిందని, అదే రోజు నుంచి రాష్ట్రంలో ఈ దుష్ప్రచారానికి ఆరంభమైందని తెలిపారు. రాజకీయ లబ్ధి కోసం ఏ అంశాన్నైనా వాడుకునే అలవాటు చంద్రబాబు నాయుడు ఉందని, అదే క్రమంలో కోట్లాది మంది భక్తులు ఆరాధించే వెంకటేశ్వర స్వామి వారిని, స్వామివారి ప్రసాదాన్ని, పవిత్ర తిరుమల ఆలయాన్ని కూడా రాజకీయాలకు వాడుకోవడం అత్యంత బాధాకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సీబీఐ ల్యాబ్ నివేదికలు స్పష్టంగా నిజాలను వెల్లడించినప్పటికీ, తిరుమల ప్రసాదంపై ఇంకా ఎందుకు విషప్రచారం కొనసాగుతోందని ప్రశ్నించారు. తప్పుడు ఫ్లెక్సీలు, సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలు కొనసాగుతున్నాయని, కొంతమంది మీడియా సంస్థలు కూడా బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తున్నాయని విమర్శించారు. రాష్ట్ర ప్రజలకు, ముఖ్యంగా ఆదోని నియోజకవర్గ ప్రజలకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున స్పష్టమైన విజ్ఞప్తి చేస్తూరాజకీయాల కోసం చివరకు దేవుడినీ వదలని ఈ తరహా కుట్రల పట్ల అప్రమత్తంగా ఉండాలని, అసత్య ప్రచారాలను నమ్మవద్దని కోరారు. ఈ విషయాలన్నింటిని ఆదోని మాజీ శాసనసభ్యులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ వై. సాయిప్రసాద్ రెడ్డి ఈరోజు మీడియా మిత్రుల సమావేశంలో వెల్లడించారు.

# బహుళధృవ ప్రపంచంలో ఏకపక్ష దాడి చెల్లదు!

**పల్లె వెలుగు**




ప్లేటో రిపబ్లిక్ నుంచి నేటి వరకూ రిపబ్లికనిజం సుదీర్ఘ ప్రస్థానం సాగించింది. ఫ్రెంచి విప్లవ క్రమంలో అది సుసంపన్నమై స్వేచ్ఛ, సమానత, సౌహార్ద్రత అనే నినాదాలు ఇచ్చింది. వీమర్ రిపబ్లిక్ పతనం, ముస్సోలినీ హిట్లర్‌ల కుత్సితపు ఫాసిజం పుట్టుకలతో ఆ ప్రయాణం తీవ్రమైన ఒత్తిళ్లకు గురైంది. ఫాసిజం ఓటమి, రీచ్ స్టాగ్‌పై ఎర్రజెండా ఎగరేయడంతో రిపబ్లికనిజం నూతన జీవం పోసుకుంది.

# పేదల ముంగిటకే ఎన్టీఆర్ భరోసా పెన్షన్ : గ్రామ నాయకుడు అమరసింహారెడ్డి



**పాణ్యం జనవరి 31 పల్లె వెలుగు :**

మండలం పరిధిలోని నెరవాడ గ్రామంలో టిడిపి గ్రామ నాయకుడు అమరసింహా రెడ్డి ఆధ్వర్యంలో శనివారం వేకువజామున పేదల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం అందిస్తున్న ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.లబ్ధిదారులకు స్వయంగా ఆయన చేతుల మీదుగా పెన్షన్ అందించారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వృద్ధులకు,వికలాంగులకు, వితంతువులకు,కిడ్నీ బాధితులకు ఇస్తున్న పెన్షన్ కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రతిష్టాత్మంగా తీసుకుందని ఎన్ని ఇబ్బందులు వచ్చినా ఆటంకములుఏర్పడినను పెన్షన్ పంపిణీ జరుగుతుందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. గతంలో పెన్షన్ కోసం వృద్ధులు వికలాంగులు కార్యాలయాల చుట్టూ తిరగాల్సి వచ్చేదని కానీ ఈ కూటమి ప్రభుత్వం హయాంలో లబ్ధిదారుల ఇంటి ముంగటికే వచ్చి సాయం అందిస్తుందని అన్నారు.ఒకటవ తేదీ ఆదివారం సెలవు దినం కావడంతో ఒకరోజు ముందుగానే పెన్షన్ అందించామని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఓబులేసు,టిడిపి నాయకుడు మునీశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.

# జిల్లా కేంద్రంలో బీసీ బాలుర బాలికల సంక్షేమ హాస్టళ్లకు సొంత భవనాలు ఏర్పాటు చేయాలని వినతి పత్రం



**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**

నంద్యాల జిల్లా కేంద్రంలోని బీసీ బాలుర మరియు బాలికల సంక్షేమ హాస్టళ్లకు సొంత భవనాలు ఏర్పాటు చేయాలని ఈరోజు రిజర్వేషన్ల పరిరక్షణ సమితి యువజన విభాగం ఆధ్వర్యంలో రాష్ట్ర మైనార్టీ సంక్షేమ శాఖ మరియు న్యాయశాఖ మంత్రి ఎన్ఎండి ఫరుక్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. నంద్యాల జిల్లా కేంద్రంలో శిధిలమైపోయిన హాస్టల్ స్థానంలో నూతన భవనం నిర్మించాలని సరియైన హాస్టల్ వసతి సౌకర్యం లేక ఎంతోమంది పేద విద్యార్థులు విద్యకు దూరమవుతున్నారు. కావున బీసీ బాల బాలికలకు ప్రీ మెట్రిక్ మరియు పోస్ట్ మెట్రిక్ వసతి గృహాలకు ప్రత్యేక నిధులు కేటాయించి నూతన భవనాలు నిర్మించాలని మంత్రి గారిని కోరడం జరిగింది. నంద్యాల జిల్లా కేంద్రానికి రాష్ట్రవ్యాప్తంగా పోటీ పరీక్షలు కోచింగ్ కు వస్తూ ఉంటారు. ప్రైవేట్ హాస్టల్లో చదువుకుంటూ వేలకు వేలు ఫీజులు కట్టలేక ఎంతోమంది పేద విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారు. కావున వారికోసం జిల్లా కేంద్రంలో బీసీ స్టడీ సర్కిల్ ఏర్పాటు చేయాలని వారు కోరారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మైనార్టీ సంక్షేమ శాఖ మరియు న్యాయ శాఖ మంత్రి ఎన్ ఎండి ఫరూక్ స్పందిస్తూ సంబంధింత శాఖ మంత్రి దృష్టికి తీసుకువెళ్లి ఈ సమస్యను త్వరితగతిన పరిష్కరిస్తామని ఆయన హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్ పి ఎస్ రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షులు పెరుగు శివకృష్ణ యాదవ్, తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి జిల్లెల్ల శ్రీరాములు, ఆర్పిఎస్ నంద్యాల జిల్లా యువజన విభాగం అధ్యక్షులు బిజినవేముల శ్రీనివాసులు, ఆర్ పి ఎస్ టౌన్ అధ్యక్షులు మనోహర్, న్యాయవాదులు జగదీష్, మధు, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# అట్టహాసంగా ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ

**మహానంది, పల్లె వెలుగు**



మహానంది మండలంలోని గ్రామాల్లో తెలుగుదేశం పార్టీ నాయకులు, అధికారుల ఆధ్వర్యంలో తెల్లవారుజాము నుంచే ఎన్‌టీఆర్ భరోసా ఫించన్ల పంపిణి కార్యక్రమం అట్టహాసంగా జరిగింది. శనివారం మసీదుపురం గ్రామంలో తెలుగుదేశం పార్టీ మండల క్లస్టర్ ఇన్చార్జి నరాల చంద్రమౌళీశ్వర్ రెడ్డి లబ్ధిదారుల ఇంటింటికి తిరిగి పింఛన్లు పంపిణీ చేశారు.ఆయన మాట్లాడుతూ.. ప్రతి నెలా రాష్ట్ర ప్రభుత్వం అందించే ఎన్టీఆర్ భరోసా పెన్షన్, పేదవారికి ఆసరాగా ఉంటుందని తెలిపారు. ఎన్టీఆర్ భరోసా పేరిట వృద్ధులు, వితంతువులు, వికలాంగులు, ఒంటరి మహిళలకు పెన్షన్ నగదును అందజేస్తున్నారని తెలిపారు.ఒక రోజు ముందుగానే ఇంటి వద్దకే పింఛన్లు అందజేస్తున్న ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబుకే దక్కిందన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నరాల జయ చంద్రారెడ్డి, సచివాలయ, రెవిన్యూ సిబ్బంది, బూత్ కన్వీనర్లు, టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకు 'స్టాప్-వాష్ అండ్ గో' కార్యక్రమం

**పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్ :**
కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ ఆదేశాల మేరకు రోడ్డు ప్రమాదాల నివారణకు అర్ధరాత్రి నుండి తెల్లవారుజాము వరకు కర్నూలు పోలీసులు వాహనాల డ్రైవర్లకు "స్టాప్ – వాష్ అండ్ గో" కార్యక్రమం నిర్వహిస్తున్నారు. వాహనాలకు సంబంధించిన పత్రాలు, డ్రైవర్ల లైసెన్సుల వంటి భద్రతా ప్రమాణాలను పరిశీలిస్తున్నారు.కర్నూలు జిల్లా లో ఆదోని, పత్తికోండ, ఎమ్మిగనూరు, కర్నూలు సబ్ డివిజన్ లలోని






నేషనల్ హైవేల లో లారీలు, ప్రవేట్ ట్రావెలింగ్ బస్సులు, ఆర్టీసి బస్సులు , కార్లు, మినీ వ్యాన్లు, లగేజీ బొలేరో వాహనాలను పోలీసులు ఆపి ఆ డ్రైవర్లకు నీళ్లతో ముఖం కడిగించి పంపిస్తున్నారు.వాహనాలను అతి వేగంతో నడపకూడదని, రాంగ్ రూట్ లో వెళ్ళకూడదని, పరిమితికి మించి ప్రయాణీకులను ఎక్కించుకోకూడదనిన పోలీసు అధికారులు ఆయా వాహనాల డ్రైవర్లకు తెలియజేస్తున్నారు.

## కొత్తూరు దేవస్థానంలో వసతి గృహ నిర్మాణమునకు 6 లక్షలు విరాళం



**పాణ్యం జనవరి 31 పల్లె వెలుగు :**
మండలం పరిధిలోని ఎస్,కొత్తూరు గ్రామంలో వెలిసిన ప్రముఖ శైవ క్షేత్రం శ్రీ వల్లి దేవసేన శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవస్థానం నందు భక్తుల సౌకర్యార్థం నిర్మించు చున్న అతిథి వసతి గృహ నిర్మాణమునకు భక్తులు శనివారం రూ 6 లక్షలు విరాళంగా సమర్పించినట్లు ఆలయ ఈవో రామక్రిష్ణ తెలిపారు.స్థానిక కొత్తూరు గ్రామానికి చెందిన కీ"శే" శిరసాని వెంకట్రామిరెడ్డి జ్ఞాపకార్థం ధర్మపత్ని శిరసాని మల్లేశ్వరమ్మ కుమారుడు శిరసాని సుబ్బారెడ్డి ఒక లక్ష రూపాయలు, నంద్యాల మండలం ఊడుమలుపూరు గ్రామానికి చెందిన విశ్రాంత ఉపాధ్యాయుడు మల్లెల శివారెడ్డి ధర్మపత్ని మల్లెల కళావతమ్మ కుటుంబ సభ్యులు 5 లక్షల రూపాయలు విరాళంగా సమర్పించారని వారికి ఆలయ మర్యాదలతో ప్రత్యేక పూజలు నిర్వహించి, శాలువాలు, పూలమాలలతో సత్కరించి ప్రసాదము, స్వామివారి చిత్రపటమును అందజేశారు. ఈ కార్యక్రమంలో అర్చకులు వీరయ్య స్వామి, నారాయణ స్వామి, సురేష్ శర్మ, ఆలయ సిబ్బంది సుబ్బారెడ్డి, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## రామలింగేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు

**బెల్దోన స్వామి ఆధ్వర్యంలో స్వామి వారికి విశిష్ట పూజలు**

**నందవరం పల్లె వెలుగు జనవరి 31**
నందవరం మండల పరిధిలోని ముగతి గ్రామంలో నూతనంగా నిర్మించిన రామలింగేశ్వర స్వామికి ఏడాది పూజలు ఘనంగా నిర్వహించారు.మొదటి సంవత్సరం సందర్భంగా బెల్దోన స్వామి భక్తబృందం పురోహితులు పవన్ నేతృత్వంలో శనివారం



రామలింగేశ్వర స్వామికి విశిష్ట పూజలు గావించారు. ఉదయం స్వామివారికి జలాభిషేకం,పంచామృతాభిషేకం, హోమ పూజలు నిర్వహించారు. గ్రామస్తులు పిండి వంటలతో నైవేద్యాలు సమర్పించి స్వామివారికి మొక్కులు తీర్చుకున్నారు. సాయంత్రం ఆదిదంపతులు పార్వతి, పరమేశ్వరులు పల్లకిలో పురవీధుల్లో ఊరేగింపు చేపట్టారు.సర్పంచు ముగతి విరుపాక్షిరెడ్డి,మాజీ జడ్పీటీసీ సభ్యులు ఈరన్న గౌడ్ స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు.కార్యక్రమంలో మండల తెదేపా ఆర్గనైజింగ్ సెక్రటరీ భార్గవ్ యాదవ్,సోమశంకరరెడ్డి,సాయిబాబా రెడ్డి, తారకరాముడు,జయరాం,ఉరుకుందు,సుధాకర్,గ్రామ పెద్దలు,గ్రామస్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నవోదయం 2.0 ద్వారా నాటుసారా రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు కృషి

**-నాటుసారా తయారీ మానేసిన వారికి ప్రత్యామ్నాయ ఉపాధి కల్పన,**

**-జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి**

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**
నవోదయం 2.0 ద్వారా నాటుసారా రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి పేర్కొన్నారు.శనివారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియం ప్రాంగణం లో నవోదయం 2.0 లో భాగంగా రెండవ విడత ప్రత్యామ్నాయ ఉపాధి కల్పనకు సంబంధించి కర్నూలు నగరం బంగారుపేట వాసులు 20 మంది లబ్ధిదారులకు ఇండియన్ బ్యాంకు ద్వారా మంజూరైన ఆటోలు , తోపుడు బండ్లు , కంకర మిల్లర్ లను కలెక్టర్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... సమాజంలో ప్రతి ఒక్కరూ గౌరవంగా బ్రతకాలని సూచించారు.. నాటు సారా తయారీ మాని, ముందుకు వచ్చిన వారిని అభినందిస్తూ, మంచిగా బ్రతకడానికి ఉపాధి అవసరమని, ప్రభుత్వం ఇచ్చిన ఉపాధిని వినియోగించుకుని పిల్లల భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలని లబ్ధిదారులను కోరారు. నియమిత వేగంతో ఆటోలను జాగ్రత్తగా భద్రతా నియమాలు పాటిస్తూ నడపాలని కోరారు. ఆటోలో ఎక్కువమందిని తీసుకుని వెళ్ళరాదని, ఎక్కువ పైకం వసూలు చేయరాదని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బంగారు పేట వాసులకు 20 లక్షల రూపాయల రుణాల చెక్కును అందజేశారు. ఎక్సైజ్ శాఖ డిప్యూటీ కమిషనర్ శ్రీదేవి మాట్లాడుతూ... బంగారు పేటలో ఇంకా మిగిలిపోయిన వారు నాటు సారా ని తయారు చేయడం ఆపివేసి



సగౌరవంగా బ్రతికే జీవనోపాధిని ఆపాదించు కునే విధంగా ముందుకు రావాలని, అందుకు ప్రభుత్వం అన్ని విధాల సహాయం చేస్తుందని తెలియజేశారు. ఎక్సైజ్ సూపరింటెండ్ సుధీర్ బాబు మాట్లాడుతూ... కర్నూలు పట్టణం లో మెప్మా వారి సహాయంతో ఇండియన్ బ్యాంక్ అందించిన ఋణాలను ఎప్పటికప్పుడు కంతులు చెల్లించి, పిల్లలకు మంచి భవిష్యత్తును ఇవ్వాలని కోరారు. మెప్మా పీడీ శ్రీనివాసులు మాట్లాడుతూ... మెప్మా పట్టణ పేద ప్రజలకు అన్ని రకాల ఉపాధి కొరకు రుణాలు మంజూరు చేయటానికి సిద్ధంగా ఉంటుందని, దీనిని బంగారుపేట వాసులు వినియోగించుకోవాలని కోరారు. ఈ సమావేశానికి అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ రామకృష్ణారెడ్డి, మెప్మా పీడీ శ్రీనివాసులు ఇండియన్ బ్యాంక్ మేనేజర్ , ఎక్సైజ్ ఇన్స్పెక్టర్లు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## పదవీ విరమణ ఉపాధ్యాయుడికి పి ఆర్ టి యు నాయకుల సన్మానం

**బండి ఆత్మకూరు పల్లె వెలుగు జనవరి 31**
పదవీ విరమణ చేసిన ఉపాధ్యాయుడికి పంచాయతీరాజ్ టీచర్స్ యూనియన్ నాయకులు ఘనంగా సన్మానించి సత్కరించారు. బండి ఆత్మకూర్ మండల పరిధిలో ఉన్న ఎర్రగుంట్ల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో భౌతిక శాస్త్ర ఉపాధ్యాయుడు అన్నం చిన్న భాస్కర్ రెడ్డి పదవీ విరమణ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో శనివారం జరిగిన ఓ సమావేశంలో భాస్కర్ రెడ్డిని సన్మానించారు. పంచాయతీరాజ్ టీచర్స్ యూనియన్ నంద్యాల జిల్లా అధ్యక్షులు ఎన్ వి భాస్కర్ రెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి సయ్యద్ చాంద్ బాషా ,జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వై రామ పక్కిరెడ్డి హాజరై భాస్కర్ రెడ్డి దంపతులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కృష్ణారావు, చంద్రశేఖర్ రెడ్డి,రాజశేఖర్ రెడ్డి, దేవనాల శ్రీనివాసులు,సుదర్శన్, రెడ్డి,శివ నాగిరెడ్డి, హుస్సేన్ సాహెబ్, జెసి నరసింహులు, రజనీకాంత్ రెడ్డి,బండి ఆత్మకూరు మండల నాయకుడు పి శ్రీనివాసులు, శ్రీధర్ రెడ్డి, రామకృష్ణారెడ్డి, శివప్రసాద్, శ్రీనివాసరెడ్డి, గజేంద్రుడు, శేఖర్ రెడ్డి, తోపాటు వివిధ మండలాల నాయకులు రాజగోపాల్ రెడ్డి, విశ్వనాథ్,ఆనందప్ప, విశ్వనాథరెడ్డి, రాజశేఖర్ రెడ్డి,రఘు,



తిమ్మరాజు, శివరామిరెడ్డి,లక్ష్మీకాంత్ రెడ్డి,బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి, లక్ష్మీ ఈశ్వర్ రెడ్డి, మనోహర్ రెడ్డి, మద్దిలేటి, వెంకటేశ్వర్ రెడ్డి,మహిళా ఉపాధ్యాయులు ఉమామహేశ్వరి, శోభారాణి, అనిత తదితరులు పాల్గొన్నారు.

## 2026 ఫిబ్రవరి 12న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె జయప్రదం చేయాలనీ పిలుపు, సిఐటీయు, ఏఐటీయుసి






**పల్లె వెలుగు నంద్యాల రూరల్.**
లేబర్ కోడ్స్ను త్రిప్పికొడదాం దేశవ్యాప్త సమ్మె ను జయప్రదం చేయాలని కోరుతూ రామకృష్ణ డిగ్రీ కాలేజ్ ఆడిటోరియంలో కార్మిక సంఘాల సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు అధ్యక్ష వర్గముగా సిఐటియు జిల్లా అధ్యక్షులు ఏసురత్నం ఏఐటియుసి జిల్లా అధ్యక్షుడు రఘురాం మూర్తి అధ్యక్షత వహించగా ఈ సదస్సుకు ముఖ్య అతిథులుగా సిఐటియు రాష్ట్ర కార్యదర్శి ఏ నాగరాజు ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి మునెప్ప ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడుతూ..కార్మికులను, ఉద్యోగులను కట్టుబానిసలుగా చేసే లేబర్కోడ్స్ 21-11-2025 తేదీ నుండి దేశవ్యాప్తంగా అమల్లోకి వచ్చాయి. 29 కార్మిక చట్టాలు రద్దయ్యాయి. కేరళ రాష్ట్రం ఒక్కటే కొత్త లేబర్ కోడ్స్ అమలుకు నిరాకరించింది. బీహార్ ఎన్నికల్లో నెగ్గిన వారానికి కేంద్ర బీజేపీ ప్రభుత్వం లేబర్కోడ్స్ను అమల్లోకి తెచ్చింది. విద్యుత్తు సవరణ బిల్లును, విత్తనాల సవరణ బిల్లును బడ్జెట్ సమావేశాల్లో ఆమోదించడానికి కేంద్ర ప్రభుత్వం రంగం సిద్ధం చేసింది. రైతులకు గిట్టుబాటు ధరలు ఇవ్వాలి. లేబర్కోడ్స్కు వ్యతిరేకంగా పోరాడాలని అఖిలపక్ష ట్రేడ్ యూనియన్లు, సంయుక్త కిసాన్ మోర్చా (520 సంఘాలు) 2026, ఫిబ్రవరి 12న సమ్మెకు పిలుపునిచ్చాయి. కార్పొరేట్ల ఒత్తిడితోనే పాలకవర్గం లేబర్ కోడ్స్ను అమల్లోకి తెచ్చింది. కార్మిక వర్గాన్ని మరింతగా దోచుకోవడానికి ఇప్పుడున్న కార్మిక చట్టాలు అడ్డుగా ఉన్నాయనేది వారి విధానం. కార్మికవర్గానికి ఇప్పుడున్న హక్కులను కూడా తొలగించడమే లేబర్ కోడ్ల సారాంశం. ఇప్పటివరకూ కార్మిక చట్టాల్లో ఉన్న సారాన్ని పిండి వదిలిన పిప్పే ఈ లేబర్ కోడ్ కేంద్ర బిజెపి ప్రభుత్వం ప్రజల డబ్బులు కోట్ల రూపాయలు లేబర్ కోడ్లు గొప్పవని ప్రచారానికి (యాడ్స్) ఖర్చు పెడుతున్నారు. లేబర్ కోడ్స్లో ఒక్కటంటే ఒకటైన కార్మికులకు ఉపయోగపడే అంశం ఉందా? అని సవాల్ చేస్తున్నాం. ప్రభుత్వ ప్రకటనలు 'ఆ' నుంచి 'క్ష' వరకూ అన్ని కేంద్ర బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్లకు అమ్ముడుపోయింది. మన రాష్ట్రంలోని టీడీపీ, జనసేన, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలు పార్లమెంట్లో లేబర్కోడ్లకు అనుకూలంగా ఓటువేశాయి. ఇప్పుడు లేబర్కోడ్లు అమలు చేయడానికి కూడా రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం సిగ్గు లేకుండా వెనకాడడం లేదు. పైగా రాష్ట్రంలో 8 గంటల పనిగంటలను 12 గంటలకు పెంచుతూ, రాత్రి సమయాల్లో మహిళలు పనిచేయాలని కేబినెట్ నిర్ణయించింది. కనుక కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా కార్మికులు, రైతాంగం విస్తృతంగా కదిలి లేబర్ కోడ్స్కు వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు. అనంతరం ఏఐటీయూసీ రాష్ట్ర నాయకులు రమేష్ , ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి సుంకయ్య, ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు జి రమణకుమారి, ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఎం నిర్మలమ్మ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శిలు ఎం ఎన్ నాయక్, బాబా ఫక్రుద్దీన్, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కే ఎం డి గౌస్ ఏఐటియుసి జిల్లా నాయకులు మురళీధర్ పట్టణ కార్యదర్శి శ్రీనివాసులు సిఐటియు జిల్లా నాయకులు బాల వెంకట్, తిరుపతయ్య , వెంకట్ లింగం, ఏపీ రైతు సంఘం జిల్లా నాయకులు సోమన్న తదితరులు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా జరుగుతున్న సమ్మెలో కార్మికులు ప్రజలు ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు సీనియర్ నాయకులు తోటమందులు, ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకురాలు వేదవతి, ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు సుబ్బరాయుడు, ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా నాయకురాలు నాగరాణి, సునీత , ఏ ఐ టి యు సి పట్టణ అధ్యక్షులు భూమిని శ్రీనివాసులు, మున్సిపల్ వర్కర్ సీనియర్ నాయకులు ప్రతాప్ , రంజిత్, సిఐటియు నాయకులు సుబ్బారావు, ఏ ఐ టి యు సి నాయకులు ఈశ్వరమ్మ, తులసమ్మ, సుబ్బమ్మ, జైలాన్, డేవిడ్, రామాంజనేయులు తోపాటు కార్మికులు, ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్ట చర్యలు తీసుకోవాలి









**-రోడ్డు భద్రతా నియమాలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు.**
**-వాహనాల్లో అధిక లోడింగ్‌కు తావులేదు.**
**-37వ జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవం ముగింపు కార్యక్రమంలో మంత్రి ఎన్.ఎం.డి. ఫరూక్.**
**-డ్రైవర్లు ప్రమాదం జరగక ముందే అప్రమత్తంగా ఉండాలి.**
**-జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.**

**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**

వాహనదారులు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించి రోడ్డు ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి శ్రీ ఎన్.ఎం.డి. ఫరూక్ అన్నారు.
వాహనాలలో అధిక లోడింగ్ చేయడం వల్ల ప్రమాదాల ముప్పు పెరుగుతుందని, దీనిపై డ్రైవర్లు ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. శనివారం నంద్యాల పట్టణంలోని విజయ పాల డైరీ సమీపంలో లారీ ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన 37వ జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవం ముగింపు కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ శ్రీమతి జి. రాజకుమారితో కలిసి మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డీటీఓ శివారెడ్డి, ఆర్ & బీ ఎస్ఈ శ్రీధర్ రెడ్డి, రాయలసీమ ఎక్స్‌ప్రెస్‌వే ప్రైవేట్ లిమిటెడ్ ప్రాజెక్ట్ హెడ్ మదన్ మోహన్, చాపిరేవుల టోల్ ప్లాజా అధికారులు, లారీ మరియు ఆటో డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, వాహనాల సంఖ్య పెరగడం వల్ల రోడ్లపై ట్రాఫిక్ సమస్య తీవ్రమైందని, అందువల్ల ప్రతి ఒక్కరూ నియమ నిబంధనలు కచ్చితంగా పాటిస్తూ ప్రమాదాల నివారణకు అవసరమైన అన్ని జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు. వాహనం నడుపుతున్న సమయంలో సెల్‌ఫోన్‌లో మాట్లాడకూడదని, మత్తు పదార్థాలు సేవించి డ్రైవింగ్ చేయడం అత్యంత ప్రమాదకరమని స్పష్టం చేశారు. ఫోన్ కాల్ వచ్చినప్పుడు వాహనాన్ని పక్కకు నిలిపి మాట్లాడాలని, డ్రైవింగ్ చేస్తూనే ఫోన్ మాట్లాడడం పెద్ద తప్పిదమని హెచ్చరించారు. ఒక ప్రమాదాన్ని నివారిస్తే ఒక తరాన్ని కాపాడినట్లేనని, డ్రైవర్లు అత్యంత అప్రమత్తతతో వాహనాలు నడపాలని అన్నారు. ప్రాణం ఎంతో విలువైనదని, రోడ్డు ప్రమాదాల కారణంగా ఎవ్వరూ ప్రాణాలు కోల్పోయే పరిస్థితులు రాకుండా రవాణా శాఖ అధికారులు జిల్లాలో ప్రమాదాల నివారణపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. ప్రజలలో ట్రాఫిక్ నిబంధనలపై విస్తృత అవగాహన కల్పించాలన్నారు. పోలీసు, రవాణా శాఖలు సమన్వయంతో పక్కా ప్రణాళిక రూపొందించి ప్రమాదాలకు గురయ్యే బ్లాక్ స్పాట్ ప్రాంతాల్లో స్పీడ్ బ్రేకర్లు, కల్వర్టులు, అండర్ పాస్‌ల వద్ద రేడియం స్టిక్కర్లు, సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు. మద్యం సేవించి, హెల్మెట్ లేకుండా, సీట్ బెల్ట్ లేకుండా వాహనాలు నడిపే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. అత్యధిక శాతం రోడ్డు ప్రమాదాల వల్లే ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నారని ప్రతి ఒక్కరూ గుర్తించి, మన ప్రాంతంలో రోడ్డు ప్రమాదాల నివారణకు సహకరించాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా ఆటోలలో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోవద్దని స్పష్టం చేశారు. నూనెపల్లె బ్రిడ్జి వద్ద ట్రాఫిక్ సమస్య ఎక్కువగా ఉంటున్నందున అక్కడ బస్సుల నిలుపుదల కోసం ప్రత్యేక సర్వీస్ రోడ్డును ఏర్పాటు చేస్తామని తెలిపారు. జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ జిల్లాలో రోడ్డు ప్రమాదాలను పూర్తిస్థాయిలో నివారించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పటిష్ట చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రమాదం జరిగిన తర్వాత బాధపడటంకన్నా, ప్రమాదాలు జరగకుండా ముందస్తుగా అప్రమత్తంగా ఉండి జాగ్రత్తగా వాహనాలు నడపాలని డ్రైవర్లకు సూచించారు. ప్రాణం ఎంతో విలువైనదని, రోడ్డు ప్రమాదాల కారణంగా ఎవరూ ప్రాణాలు కోల్పోకుండా ఉండేందుకు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలన్నారు. రోడ్డు భద్రతపై ప్రజలందరూ అవగాహన పెంచుకొని బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కోరారు. ఇటీవల కాలంలో బస్సు ప్రమాదాలు అధికంగా జరుగుతున్నాయని, చాలావరకు ప్రమాదాలకు డ్రైవర్ల నిర్లక్ష్యమే కారణమవుతోందని కలెక్టర్ పేర్కొన్నారు. ముఖ్యంగా రాత్రి ఒంటిగంట నుంచి రెండు గంటల మధ్య ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని, ఆ సమయంలో డ్రైవర్లు మరింత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. రాత్రి వాహనాలు నడిపే డ్రైవర్లు పగలు సరిపడ విశ్రాంతి తీసుకొని, ఎదురుగా వస్తున్న వాహనాలను గమనిస్తూ జాగ్రత్తగా డ్రైవింగ్ చేయాలన్నారు. వాహనం నడపకముందు వాహన ఫిట్‌నెస్‌ను తప్పనిసరిగా పరిశీలించాలని, ఫిట్‌నెస్ సర్టిఫికెట్‌తో పాటు అవసరమైన అన్ని పత్రాలు కలిగి ఉండాలని తెలిపారు. బ్యాటరీలలో మంటలు చెలరేగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వాహనాలకు సంబంధించిన ఫిట్‌నెస్ సర్టిఫికెట్లు, ఇతర పత్రాలను త్వరలోనే ఆన్‌లైన్ ద్వారా సులభంగా పొందే విధంగా చర్యలు తీసుకుంటున్నామని, డ్రైవర్లు కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం ఉండదని తెలిపారు. బస్సులు, టాక్సీలు, ఆటోలు తదితర వాహనాల్లో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోవడం వల్లే అనేక ప్రమాదాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. రోడ్డు భద్రతా నియమాలను పాటించని వారిపై ఎలాంటి ఉపేక్ష లేకుండా కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. ఈ ఏడాది 2026లో జిల్లాలో రోడ్డు ప్రమాదాలను పూర్తిస్థాయిలో తగ్గించడమే లక్ష్యంగా పనిచేయాలని అధికారులకు సూచించారు. ప్రమాదాల్లో కాళ్లు, చేతులు విరిగి జీవితాంతం నరకప్రాయమైన జీవితం గడపాల్సి వచ్చే పరిస్థితులు ఉంటాయని, ప్రతి డ్రైవర్ తన కుటుంబం – భార్య, పిల్లలు, తల్లిదండ్రులను గుర్తు చేసుకొని జాగ్రత్తగా వాహనం నడపాలని హితవు పలికారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తన వ్యక్తిగత అనుభవాన్ని సంక్షిప్తంగా ప్రస్తావిస్తూ, రోడ్డు ప్రమాదంలో తన తల్లిదండ్రులను కోల్పోయిన బాధ తనకు ఇప్పటికీ వెంటాడుతుందని తెలిపారు. ఒక చిన్న నిర్లక్ష్యం వల్ల కుటుంబాలు శాశ్వతంగా నష్టపోతాయని, అటువంటి విషాదాలు మరెవరికీ ఎదురుకాకుండా ఉండాలనే ఉద్దేశంతోనే ఈ హెచ్చరికలు చేస్తున్నానని పేర్కొన్నారు. ప్రతి డ్రైవర్ బాధ్యతతో వ్యవహరించి అమాయకుల ప్రాణాలను కాపాడాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో భాగంగా లారీ మరియు ఆటో డ్రైవర్ల కోసం కర్నూలు మెడికవర్ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు.

## ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కార్యక్రమంలో పాల్గొన్న బిలకలగూడూర్ కూటమి నాయకులు

**పల్లె వెలుగు దినపత్రిక**

గడివేముల నంద్యాల జిల్లా గడివేముల మండలం బిలకలగూడూరు గ్రామం లో ఎన్టీఆర్ భరోసా పింఛన్ సచివాలయం సిబ్బందితో కలిసి గ్రామంలో పెన్షన్ పంపిణీ చేశారు. కూటమి ప్రభుత్వం పేదలకు అవ్వ తాతలకు వికలాంగులకు సూపర్ సిక్స్ పథకాలలో భాగంగా హామీలను ఇచ్చిన ప్రతి ఒక్క విషయాన్ని నెరవేరస్తూ ముందుకు సాగుతున్న ఈ ప్రభుత్వానికి అనగా టిడిపి, జనసేన,బిజెపి (కూటమి )కలయికతో ప్రజలు ఎంతో ఆనందంగా ఉన్నారని వారు తెలిపారు. జనసేనకు సంబంధించిన ప్రతి కార్యకర్త తన నాయకుని పవన్ కళ్యాణ్ ఉప ముఖ్యమంత్రి )మాటకు కట్టుబడి ప్రజలకు అన్ని విధాల అందుబాటులో ఉండి అందరితో కలిసి పనిచేసి జనసేన పార్టీ బలోపేతానికి అందరు సహకరించాలని పుల్లారెడ్డి(జనసేన) తెలిపారు. కార్యక్రమం లో గ్రామ నాయకులు పోగుల జయప్రకాష్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి షేక్ నజీర్ అహమ్మద్ (వలి), టీడీపీ గ్రామ అద్యక్షుడు అజమ్,జనసైన నాయకులు సిరిపి రెడ్డి పుల్లరెడ్డి,కాటేపోగు వెంకటేశులు,మద్దిలేటి మరియు టిడిపి కార్యకర్తలు షఫీ అహ్మద్ నూర్ మొహమ్మద్ అప్సర్ మరియు సచివాలయ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## ఇప్పటికైనా ముఖ్యమంత్రి చంద్రబాబు గారు యావత్ ప్రపంచంలో నీ హిందువులకు బహిరంగ క్షమాపణ చెప్పాలని



**బద్వేల్ జనవరి 31( పల్లె వెలుగు)**

రాష్ట్రవ్యాప్తంగా వైసిపి పార్టీ. తలపెట్టిన ఈ కార్యక్రమం లో భాగంగా. బద్వేల్లో ఎమ్మెల్యే శ్రీమతి డాక్టర్ సుధ గారు మాజీ ప్రభుత్వ సలహాదారు పోతిరెడ్డి నాగార్జున రెడ్డి గారు మాట్లాడుతూ. శ్రీ వెంకటేశ్వర స్వామి లడ్డు ప్రసాదము లో. గత ప్రభుత్వంలో.పంది కొవ్వు .జంతువు లకొవ్వు. చాప నూనె .కలిసిందని. వారికి వచ్చే జన్మలో కాదు ఈ జన్మలోనే పనిష్మెంట్ ఉంటుందని. తప్పుడు ప్రచారం చేసి రాజ్యాంగ బద్ధంగా ముఖ్యమంత్రి గా ప్రమాణం చేసిన చంద్రబాబు .ఈ విధంగా మాట్లాడడం ఇప్పుడు సుప్రీంకోర్టు లో. సి.బి.ఐ. సమర్పించిన చార్ షీట్లో జంతువుల కొవ్వు నెయ్యిలో కానీ ప్రసాదంలో కానీ కలవలేదని. రిపోర్టు ఇవ్వడం జరిగిందని. అలాగే సనాతన హిందువుని చెప్పుకునే పవన్ కళ్యాణ్ గారు లడ్డు ప్రసాదంలో జంతువుల కొవ్వు కలిపారని. అందులకు పాయిచితంగా. దుర్గమ్మ గుడి మెట్లను కింది నుంచి పైకి కొన్ని మెట్లను కడగడం. సినిమా పకీలో చేయడం జరిగింది అని.అలాగే తిరుమల వెంకటేశ్వర స్వామి దీక్ష 18 రోజు దీక్ష తీసుకొని .పాప పరిహారానికి పూజలు చేయించడం జరిగిందని. అలాగే బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పురందరేశ్వరి. జగన్మోహన్ రెడ్డి గారి పైన వైసిపి నాయకుల పైన అసత్య ఆరోపణలు చేయడం జరిగిందని. ఎల్లో మీడియా ఎల్లో పత్రికల్లో. తిరుమల ప్రసాద లడ్డు గురించి. కూటమి నాయకులు వారి ఇష్టం వచ్చినట్లు మాట్లాడడం జరిగిందని. ఇప్పుడు సిబిఐ కల్తీ జరగలేదనిఇచ్చిన రిపోర్టు. దీనికి బాధ్యులు కూటమి నాయకులే కావున వారికి తప్పకుండా శ్రీ వెంకటేశ్వర స్వామి శిక్ష వేయడం ఖాయమని. బద్వేల్ మున్సిపాలిటీ చైర్మన్. కౌన్సిలర్లు. పార్టీ అధ్యక్షులు. మరియు ఏడు మండలాలు నుంచి వచ్చిన వైసీపీ నాయకులు. జెడ్పిటిసిలు. ఎంపీపీలు .పార్టీ ప్రతినిధులు అందరూ పాల్గొని ఇప్పుడు బహిరంగంగా .చంద్రబాబు. పవన్ కళ్యాణ్. లోకేష్ బాబు. పూరందేశ్వరి. 145 .కోట్ల ప్రజలకు క్షమాపణ చెప్పాలని వారు డిమాండ్ చేశారు.

## మహానందీశ్వరుని సన్నిధిలో ఆర్డబ్ల్యూఎస్ డి ఈ పూజలు

**మహానంది, పల్లె వెలుగు**

మహానంది పుణ్యక్షేత్రంలో నందికొట్కూరు, ఆత్మకూరు ఆర్డబ్ల్యూఎస్ డి ఈ శ్రీనివాసరెడ్డి దంపతులు పూజలు నిర్వహించారు. శనివారం వీరికి అధికారులు స్వాగతం పలికారు. శ్రీ కామేశ్వరి దేవి సహిత మహానందీశ్వర స్వామి అమ్మవార్లను దర్శించుకుని అభిషేకం, కుంకుమార్చన, తదితర పూజలు నిర్వహించుకున్నారు. పూజల అనంతరం వేద పండితులు వేద ఆశీర్వచనాలు చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు. వీరి వెంట మండల ఆర్డబ్ల్యూఎస్ ఏఈ పవన్ కుమార్ పాల్గొన్నారు.



# స్థానిక ఎన్నికల విజయమే లక్ష్యం



**పల్లె వెలుగు నంద్యాల రూరల్.**

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఘన విజయం సాధించడమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త అంకితభావంతో పని చేయాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దయాకర్ రెడ్డి స్పష్టం చేశారు. జిల్లా అధ్యక్షుడు అభిరుచి మధుతో కలిసి నందికొట్కూరు పట్టణంలో శుక్రవారం నిర్వహించిన పార్టీ కార్యక్రమంలో ఆయన పాల్గొని కార్యకర్తలకు స్పష్టమైన దిశా నిర్దేశం చేశారు.ఈ సందర్భంగా పట్టణంలో రాష్ట్ర నాయకులకు ఘన స్వాగతం పలికారు. పార్టీ శ్రేణులు భారీ ర్యాలీ నిర్వహిస్తూ నాయకులను సమావేశ స్థలానికి తీసుకువచ్చారు. ర్యాలీ సందర్భంగా పార్టీ నినాదాలతో పట్టణం మార్మోగింది. అనంతరం జరిగిన విస్తృతస్థాయి సమావేశంలో నాయకులు మాట్లాడారు.దయాకర్ రెడ్డి మాట్లాడుతూ, పార్టీ బలోపేతానికి క్షేత్రస్థాయిలో ప్రజలతో నిరంతర సంబంధం ఉండాలని సూచించారు. ప్రజల సమస్యలను ముందుగా తెలుసుకొని, వాటి పరిష్కారానికి కార్యాచరణ రూపొందించాలని అన్నారు. ప్రతి వార్డు, ప్రతి కాలనీలో పార్టీని మరింత బలపర్చడమే లక్ష్యంగా పనిచేయాలని కార్యకర్తలను కోరారు.జిల్లా అధ్యక్షుడు అభిరుచి మధు మాట్లాడుతూ, స్థానిక సంస్థల ఎన్నికలు పార్టీకి కీలకమని అన్నారు. బూత్ స్థాయి నుంచి మండల స్థాయి వరకు పార్టీ నిర్మాణాన్ని పటిష్టం చేయాలని సూచించారు. మహిళలు, యువత రాజకీయాల్లో ముందుకు రావడం పార్టీకి బలంగా మారుతుందని తెలిపారు. ప్రతి కార్యకర్త పార్టీ అభివృద్ధిని తన వ్యక్తిగత బాధ్యతగా తీసుకోవాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా వైసీపీకి చెందిన మహిళా నాయకురాలు, పలువురు యువత నాయకులు పార్టీలో చేరారు. వారికి రాష్ట్ర, జిల్లా నాయకులు పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. పార్టీలో చేరిన నాయకులు పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లి, ప్రజా సేవలో ముందుండి పని చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు, మండల నాయకులు, పట్టణ నాయకులు, ప్రజాప్రతినిధులు, మహిళా విభాగం, యువజన విభాగం నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# కూలీ పనుల నుంచి కొలువు వరకు: విజయలక్ష్మి స్ఫూర్తిదాయక ప్రయాణం



**రుద్రవరం: పల్లె వెలుగు :**
రుద్రవరం మండలం యల్లావత్తుల గ్రామానికి చెందిన విజయలక్ష్మి, కటిక పేదరికాన్ని జయించి గ్రూప్-2లో ఏఎస్వో (అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్)గా ఎంపికై అందరికీ ఆదర్శంగా నిలిచారు. పూరి గుడిసెలో పుట్టి, ఐదుగురు సంతానంలో చిన్నమ్మాయిగా పెరిగిన ఆమె, చదువుకునే రోజుల్లోనూ తల్లిదండ్రులకు ఆసరాగా కూలీ పనులకు వెళ్తూనే డిగ్రీ పూర్తి చేశారు. వివాహం తర్వాత హైదరాబాద్‌లో గ్రూప్-2 శిక్షణ పొందుతున్న సమయంలో, 2023లో భర్త చెన్నయ్య రోడ్డు ప్రమాదానికి గురై మంచాన పడటంతో ఆర్థిక ఇబ్బందులు చుట్టుముట్టాయి. అయినప్పటికీ వెనకడుగు వేయని విజయలక్ష్మి, స్వగ్రామానికి తిరిగి వచ్చి అటు భర్తకు సేవ చేస్తూనే, ఉపాధి హామీ పనులకు వెళ్తూ కుటుంబాన్ని పోషించారు. పగలు ఎండలో మట్టి పనులు చేస్తూ, రాత్రిపూట అర్ధరాత్రి వరకు పుస్తకాలతో కుస్తీ పట్టి, ఎటువంటి కోచింగ్ లేకుండానే సొంత కృషితో ఈ ఘనత సాధించారు. ఫలితాలు వచ్చి ఉద్యోగం ఖాయమైనా, నేటికీ సామాన్యురాలిగా కూలీ పనులకు వెళ్తూ ఆమె కనబరుస్తున్న పట్టుదల మరియు నిరాడంబరతపై మండల వ్యాప్తంగా ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి.

# సంక్షేమ పథకాల అమలులో టిడిపి ప్రభుత్వం వైఫల్యం... మాజీ ఎమ్మెల్యే గంగుల



**రుద్రవరం.పల్లె వెలుగు :**
సంక్షేమ పథకాలు అమలు చేయడంలో టిడిపి ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందినదని ఆళ్లగడ్డ మాజీ ఎమ్మెల్యే గంగుల బ్రీజేంద్రారెడ్డి విమర్శించారు. శనివారం. మండల కేంద్రం రుద్రవరం సమీపంలోని శ్రీ వాసాపురం వెంకటేశ్వర స్వామి దేవస్థానాన్ని సందర్శించి, స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో లో ఆయన మాట్లాడుతూ ప్రస్తుత తెలుగుదేశం ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. ముఖ్యంగా తిరుమల లడ్డూ ప్రసాదం విషయంలో గత వైఎస్ఆర్సీపీ ప్రభుత్వంపై చేసిన ఆరోపణలను ఆయన ప్రస్తావిస్తూ, సిబిఐ దాఖలు చేసిన ఛార్జ్ షీట్ లో లడ్డూలో ఎలాంటి జంతు అవశేషాలు కలవలేదని తేలిపోయిందని గుర్తు చేశారు. రాజకీయ ప్రయోజనాల కోసం దైవత్వాన్ని కూడా వాడుకోవడం శోచనీయమని, ఇప్పటికైనా బురద చల్లే రాజకీయాలు మానుకొని ప్రజలకు ఇచ్చిన హామీలపై దృష్టి పెట్టాలని హితవు పలికారు. సూపర్ సిక్స్ పథకాల అమలులో ప్రభుత్వం వైఫల్యం చెందిందని ఆయన విమర్శించారు. మహిళలకు నెలకు రూ.1500, రైతులకు రూ.20,000 రైతు భరోసా, మరియు 50 ఏళ్లు దాటిన వారికి పెన్షన్ వంటి హామీలు ఎక్కడికి పోయాయని ప్రశ్నించారు. ఈ హామీల అమలు కోసం మరియు ప్రజలకు జరుగుతున్న అన్యాయాలపై ప్రశ్నించడానికి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి త్వరలో తిరిగి పాదయాత్ర చేపట్టబోతున్నారని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు ఆళ్లగడ్డ మార్కెట్ యార్డ్ కమిటీ మాజీ చైర్మన్ గంధం రాఘవరెడ్డి, మాజీ జెడ్పిటిసి టిఏ నరసింహారావు, గంగిశెట్టి తిమ్మయ్య, కొల్లం పుల్లయ్య, చంద్రశేఖర్ రెడ్డి, మదర్ సాహెబ్, బాలిశ్వరరెడ్డి, రమణారెడ్డి, కాంత రెడ్డి, పాణ్యం చంద్ర, జయరాముడు,వైఎస్ఆర్సీపీ నాయకులు మరియు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రయాణంలో పాస్‌పోర్టు కోల్పోయిన ఘటన

**గూడూరు పల్లెవెలుగు జనవరి 31**
గూడూరు పట్టణానికి చెందిన దేశ్‌పాండే మొహమ్మద్ రిజ్వాన్ అనే వ్యక్తి తన పాస్‌పోర్టు కోల్పోయినట్లు గూడూరు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. గూడూరు నుండి పొన్నకల్‌కు ప్రయాణం చేస్తున్న సమయంలో తన పాస్‌పోర్టు ఎక్కడో తప్పిపోయినట్లు ఆయన తెలిపారు. కోల్పోయిన పాస్‌పోర్టు నంబర్ ు3495628గా ఉంది. ఈ విషయంపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. పాస్‌పోర్టు ఎవరికైనా లభిస్తే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని పోలీసులు ప్రజలను కోరారు.

# శ్రీవారి లడ్డూ ప్రసాదంలో జంతువుల కొవ్వు లేదని తేల్చిన సిట్







**-పవిత్రతను దెబ్బతీసిన చంద్రబాబు, పవన్ కళ్యాణ్ క్షమాపణలు చెప్పాలి.**
**-మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి, ఎమ్మెల్సీ ఇసాక్ బాష.**
**-హింధువుల మనోభావాలు దెబ్బతీసిన చంద్రబాబు, పవన్ కళ్యాణ్ క్షమాపణలు చెప్పాలి.**
**-పవన్ కళ్యాణ్ నీ సనాతన ధర్మం ఎక్కడికి పోయింది.**
**-దేవున్ని రాజకీయ ప్రయోజనాలకు వాడుకున్న చంద్ర బాబుపాప భీతిలేని చంద్ర బాబు పచ్చకుట్ర.**

**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**
సాక్షాత్తు కలియుగ దైవం అయిన శ్రీవెంకటేశ్వర స్వామి పవిత్రమైన లడ్డూలో జంతువుల కొవ్వులు కలిపారని, కల్తీ చేశారని అపవిత్ర అయ్యిందని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దుష్ప్రచారానికి తెరతీశారని, శ్రీవారి పవిత్రతను దెబ్బతీసి ప్రతిష్టను దిగజార్చిన వీరు క్షమాపణ చెప్పాలని మాజీ ఎమ్మెల్యే శిల్పా రవి చంద్రకిషోర్ రెడ్డి, ఎమ్మెల్సీ ఇసాక్ బాష డిమాండ్ చేశారు. శనివారం నంద్యాల పట్టణం గుడిపాటిగడ్డలో వెలసిన శ్రీవెంకటేశ్వర స్వామి దేవస్థానంలో మాజీ ఎమ్మెల్యే శిల్పారవిచంద్రకిషోర్ రెడ్డి స్వామివారికి పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయం వెలుపల మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో, రాష్ట్ర మార్కెడ్ చైర్మన్ పీపీ నాగిరెడ్డి, రాష్ట్ర వైఎస్సార్సీపీ కార్యదర్శి దేశం సుధాకర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ మాబున్నీసా, వైస్ చైర్మన్ గంగి శెట్టి శ్రీధర్, వైసీపీ జిల్లా లీగల్ సెల్ అధ్యక్షుడు రామసుబ్బయ్య, జిల్లా వైసీపీ ప్రధాన కార్యదర్శి సోనుశేఖర్ రెడ్డి, జిల్లా వైసీపీ అధికార ప్రతినిధి అమృత రాజ్, మున్సిపల్ వింగ్ వైసీపీ అధ్యక్షుడు టీవై శివయ్య, జిల్లా వైసీపీ సాంస్కృతిక విభాగం అధ్యక్షుడు టీ వి రమణ, జిల్లా వైసీపీ సెక్రటరీలు దేవనగర్ బాష,హరి, శివనాగిరెడ్డి, జిల్లా వైసీపీ క్రిస్టియన్ సెల్ రవికుమార్, జిల్లా వైసీపీ మేధావుల విభాగం అధ్యక్షుడు రసూల్ ఆజాద్, వార్డు వైసీపీ నాయకులు, మాజీ కౌన్సిలర్ దండే బొజ్జయ్య, కోఆప్షన్ సభ్యులు పడకండ్ల సుబ్రమణ్యం, వార్డు వైసీపీ నాయకులు ఆర్ల వెంటస్వామి, దండే సుధాకర్, దండే శ్రీనివాసులు, మిద్దె సుబ్బయ్య, గుడిపాటి ప్రసాద్, చందు, రాజు, మరియు మున్సిపల్ కౌన్సిలర్లు, నంద్యాల అసెంబ్లీ స్థాయి వైసీపీ నాయకులు, వార్డు ఇంచార్జీలు, కార్యకర్తలు, భక్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డి, ఎమ్మెల్సీ ఇసాక్ బాష నూట్లాడుతూ శ్రీవేంకటేశ్వర స్వామి వారిని అడ్డుగా పెట్టుకొని దుష్ట రాజకీ యాలు చేస్తున్న చంద్ర బాబునాయుడు, పవన్ కళ్యాణ్ మరియు పచ్చ పార్టీనాయకులకు పాపభీతిలేదన్నారు. పచ్చముఠా చేసిన ఈ దుర్మార్గమైన చర్యలను హిందూ సమాజం క్షమించదని పేర్కొన్నారు. హిందువుల మనోభావాలను దెబ్బతీసిన సీఎం చంద్రబాబు, పవన్ కళ్యాణ్ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. తిరుపతి లడ్డూలో జంతువుల కొవ్వు లేదని సిట్ తేల్చిచెప్పడంతో ఇందంతా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేసిన కుట్ర అని తేటతెల్లం అయ్యిందన్నారు. ఎన్నికల్లో గెలఅవడానికి ల్యాడ్ టైటిలింగ్ ఆక్ట్ అని, ఒడలో డ్రగ్స్ ఉన్నాయని, 30వేల మంది మహిళలు అదృశ్య అయ్యారని వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని రాజకీయంగా అడ్డుకోవాలని కుట్రలు పన్ని అనేక అసత్యపు ఆరోణలు చేశారని, వాటి లో ఒక్కటీ కూడా ఏ ఒక్కరూకూడా రుజువు చేయలేకపోయారన్నారు. చంద్రబాబునాయుడు గెలుపు కోసం అనేక అపద్దాలను మోస్తూ ఎవ్వరినైనా వెన్నుపోటుపొడవడానికి ముందుంటారని విమర్శించారు. తను పచ్చమీడియా అండతో పదే పదే అసత్యపు ప్రచారాలను చేస్తూ ప్రజలను నమ్మించేందుకు ప్రసారాలు చేసి భక్తుల మనోభావాలను దెబ్బతీశారని, ఆందోళన వ్యక్తం చేశారు . తిరుమల తిరుపతి దేవస్థానానికి చైర్మన్ గా వైవీసుబ్బారెడ్డి, కరుణాకర్ రెడ్డిని ఎన్నుకుంటే వారు హిందువులు కాదు క్రిస్టియన్లని దుష్ ప్రాచారాని తెరలేపారన్నారు. పరకాయ ప్రవేశం చేసినట్లుగా రాత్రి పడుకొని పొద్దున్నే రంగులు వేసుకొని స్టేజి ముందుకు వచ్చి ఎర్రదుస్తులు వేసుకున్న పవన్ కళ్యాణ్ మాదిరి వీరు కాదని నిజమై భక్తి విశ్వాసాలు ఉన్నవారని పేర్కొన్నారు. తిరుమల వద్ద 2003 సంవత్సరంలో నక్సల్స్ చేసిన దాడి లో శ్రీవారి చలువ వల్ల ఆశీర్వాదాల చల్ల ప్రాణాలతో బ్రతికి బయటపడ్డాడని గుర్తు చేశారు. తిరుమల లడ్డూలో కల్తీ జరిగిందన్న ఆరోపణలపై వైవీ సుబ్బారెడ్డి సుప్రీం కోర్టుకు వెళ్లి సీబీఐ విచారణ చేయించాలని కోరడం జరిగిదన్నారు. సిట్ జరిగిన విచారణలో క్లీన్ చీట్ ఇచ్చాని తెలిపారు. ఈ విషయంపై చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్, కూటమి నాయకులు పాపపరిహారం చేసుకోవాలని, క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. పవన్ కళ్యాన్ చెబుతున్న సనాత ధర్మం ఎక్కడికి పోయిందని, ఎర్రదుస్తులు ఎక్కడికి పోయాయని ప్రశ్నించారు. చిత్త శుద్ధిలేని పవన్ కళ్యాణ్ ఏఒక్క దానిపై స్టాండ్ తీసుకున్నాడా అని ప్రశ్నించారు.

# రాష్ట్ర ఏపీపిఎస్సీ గ్రూప్-1 లో ఎంపికైన నంద్యాల వాసి మౌనిక

**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**
ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం నిన్న ప్రకటించిన ఏపీపిఎస్సీ గ్రూప్ 1 ఫలితాలలో 87 మంది రాష్ట్రవ్యాప్తంగా ఎంపిక కాగా, అందులో నంద్యాల ఎన్జీవో కాలనీ కి చెందిన మౌనిక ఎంపిడిఓ ఉద్యోగానికి ఎంపికయ్యారు. మౌనిక దివంగత ప్రముఖ వైద్యులు డాక్టర్ తిప్పారెడ్డి మనవరాలు. మౌనిక ఎంపికైన విషయం ఆమె తల్లి తండ్రులు లక్ష్మీ, మోహన్ రెడ్డి, సౌజన్య కుమారి పాత్రికేయులకు తెలిపారు. మౌనిక స్థానిక గుడ్ షెఫర్డ్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో పదవ తరగతి వరకు, రావూస్ జూనియర్ కళాశాల లో ఇంటర్మీడియట్ పూర్తి చేసి కంచి ఎస్ ఆర్ ఎం ఇంజనీరింగ్ కళాశాలలో బీటెక్, ఎంబీఏ లలో ఉత్తీర్ణత సాధించారు . క్రీడలలో బాల్ బ్యాడ్మింటన్ క్రీడ లో ఐదు సార్లు స్టార్ ఆఫ్ ఇండియా



అవార్డు అందుకున్నది. కొంత కాలం పోస్టల్ శాఖలో పని చేసి తదుపరి మినిస్ట్రీ ఆఫ్ కమ్యూనికేషన్ శాఖలో బెంగళూరు లో పని చేస్తూ ఏపీపిఎస్సీ పరీక్షలకు సిద్ధం కావడం జరిగింది. ఈ పరీక్షలో విజేతగా నిలవడానికి బెంగళూరు లో బ్యాంక్ ఆఫ్ బరోడా లో మేనేజర్ గా పనిచేస్తున్న తన భర్త కృష్ణ కాంత రెడ్డి, తల్లి తండ్రులు లక్ష్మీ మోహన్ రెడ్డి, సౌజన్య కుమారి ల ప్రోత్సాహం కారణమని మౌనిక తెలిపారు. పోటీ పరీక్షలకు వెళ్లాలనుకునే వారు ప్రణాళిక బద్దంగా, సమయాన్ని సద్వినియోగం చేసుకుని, క్రమ శిక్షణ తో పట్టుదల తో కృషి చేస్తే తప్పక అనుకున్న ఫలితాలు సాధించ గలరని అన్నారు. ఈ సందర్భంగా మౌనిక ను ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ, ఐఎంఏ నంద్యాల మాజీ అధ్యక్షులు డాక్టర్ మధుసూదనరావు తదితరులు అభినందించారు.

# పదవి విరమణ పొందిన ఎస్సై ఎ. రామక్రిష్ణ ను సన్మానించిన -కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్





**పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్ :**
సుధీర్ఘకాలం పోలీసుశాఖలో పని చేసి పోలీసు అధికారులు పదవి వీరమణ పొందడం అభినందనీయమని కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ తెలిపారు. కర్నూలు పిసిఆర్ లో పని చేస్తున్న ఎస్సై ఎ. రామకృష్ణ శనివారం పదవి వీరమణ పొందారు. ఈ సంధర్భంగా జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్సై ఎ. రామకృష్ణ ను శాలువ, పూలమాలతో కర్నూలు ఎస్పీ సత్కరించి, జ్ఞాపికను అందజేశారు. కుటుంబాలతో సంతోషంగా గడపాలని, పదవివీరమణ పొందిన తర్వాత ఏమైనా సమస్యలుంటే నేరుగా జిల్లా ఎస్పీ ని సంప్రదించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ ఆర్ అడిషనల్ ఎస్పీ కృష్ణమోహన్ , ఆర్ ఐ నారాయణ, జిల్లా పోలీసు అధికారుల సంఘం అధ్యక్షులు నాగరాజు, పదవి వీరమణ పొందిన ఎస్సై రామకృష్ణ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ఆత్మవిశ్వాసంతో కూడిన ప్రదర్శనలు అవసరం








**-విద్యార్థులకు విద్యతో పాటు ఆరోగ్యం, క్రమశిక్షణ, నైతిక విలువలు ముఖ్యం**

**నంద్యాల బ్యూరో. జనవరి 31 (పల్లె వెలుగు):**
నెరవాటి ఇంగ్లీష్ మీడియం స్కూల్, నంద్యాలలో యూఫోరియా 2 కే 26” సాంస్కృతిక మరియు ఫ్యాషన్ ఉత్సవం ఘన నిర్వహించినట్లు ఎండి నంద గుప్త, రోహిత్ లు తెలిపారు. నర్సరీ నుండి హై స్కూల్ వరకు అన్ని తరగతుల విద్యార్థులు అత్యంత ఉత్సాహంగా పాల్గొని తమ ర్యాంప్ వాక్‌లు మరియు నృత్య ప్రదర్శనలతో ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. విద్యార్థుల ప్రదర్శనలు ఎంతో అద్భుతంగా ఉండగా, వాటిని చూసిన తల్లిదండ్రులు అపారమైన ఆనందం వ్యక్తం చేశారు.విద్యార్థుల ప్రతిభ,ఆత్మవిశ్వాసం, సృజనాత్మకత ఈ కార్యక్రమంలో స్పష్టంగా కనిపించాయి. తల్లిదండ్రులు, అతిథుల ప్రశంసలు కార్యక్రమానికి మరింత ఉత్సాహాన్ని ఇచ్చాయి.ఈ సందర్భంగా సీనియర్ అడ్వకేట్ ఏపీ రాష్ట్ర మార్క్‌ఫెడ్ డైరెక్టర్. టి. తులసి రెడ్డి మాట్లాడతూ..పాఠశాల నిర్వహణ తీరును అభినందిస్తూ, విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. అకాడమిక్స్‌తో పాటు సాంస్కృతిక విద్య కూడా అవసరమని అన్నారు.టీడీపీ యువ నాయకుడు ఎన్ఎండీ ఫయాజ్ మాట్లాడుతూ విద్యార్థుల ఆత్మవిశ్వాసంతో కూడిన ప్రదర్శనలు ప్రశంసనీయం అని పేర్కొని, లక్ష్యసాధనలో నిరంతర కృషి చేయాలని విద్యార్థులను ప్రోత్సహించారు.కౌన్సిలర్ కాండే శ్యామ్ సుందర్ లాల్ మాట్లాడుతూ విద్యార్థులు, తల్లిదండ్రుల చురుకైన భాగస్వామ్యం చూసి ఆనందం వ్యక్తం చేస్తూ, పిల్లల భవిష్యత్తు నిర్మాణంలో ఉపాధ్యాయులు మరియు పాఠశాల పాత్ర కీలకమని తెలిపారు.డా. అనిల్ కుమార్ మాట్లాడుతూ విద్యతో పాటు ఆరోగ్యం, క్రమశిక్షణ, నైతిక విలువలు కూడా ముఖ్యమని విద్యార్థులకు సూచించారు.పాజిటివ్ లెర్నింగ్ వాతావరణాన్ని కల్పిస్తున్న పాఠశాల నిర్వహణను అభినందించారు.ఈ కార్యక్రమం తల్లిదండ్రులు మరియు అతిథుల అపూర్వ స్పందనతో నెరవాటి ఇంగ్లీష్ మీడియం స్కూల్ చరిత్రలో ఒక మరిచిపోలేని ఘట్టంగా నిలిచిందని ప్రిన్సిపాల్ ముమీన్ అన్నారు.

# ఆధ్యాత్మిక వాతావరణంలో ఆలయ చైర్మన్లు ప్రమాణ స్వీకారం





**సిరివెళ్ల (పల్లె వెలుగు)**
సిరివెళ్ల మండల పరిధిలోని కోటపాడు గ్రామంలో గల శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయం మరియు శ్రీ వీరభద్ర స్వామి దేవాలయాలకు సంబంధించిన ఆలయ చైర్మన్ ల నియామకం ఆధ్యాత్మిక వాతావరణం లో జరిగింది. శ్రీ చెన్నకేశవ స్వామి ఆలయ చైర్మన్ గా కల్లూరి శకుంతలమ్మ శేష ఓబులరెడ్డి ఎక్స్ ఆఫీసులో మెంబర్గా పి. శ్రీనివాసచార్యులు ధర్మకర్తలుగా కల్లూరి అలేఖ్య, చిలకల శ్రీదేవి, బోయ శివపార్వతి, చాకరజాముల సుబ్బయ్య, ఎర్రగుడి నాగేశ్వరమ్మ , కేడం వెంకటలక్ష్మమ్మ . శ్రీ వీరభద్ర స్వామి దేవాలయ చైర్మన్ గా బోయ మారినాయుడు, కో అప్షన్ మెంబర్ గా తంబళ్ల శివప్రసాద్, ధర్మకర్తలుగా మల్లు పృథ్వి రాజ్ కుమార్ రెడ్డి, మల్లెల మల్లేశ్వరమ్మ,జి రెడ్డి చిన్న సుబ్బారెడ్డి, చాకరజావేముల వెంకటరమణ, చిలుకల లత, రాగిపోగుల ఓబులమ్మ. తదితర ఆలయాలకు సంబంధించిన చైర్మన్ లతో ధర్మకర్తలతో దేవాలయ ఇన్స్పెక్టర్ మరియు గ్రూప్ దేవాలయాల ఈఓ ప్రమాణ స్వీకారం చేపించి వెంటనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి డైరెక్టర్ చేతుల మీదుగా నీటి సంఘం వైస్ చైర్మన్ చింతకుంట్ల బూసిరెడ్డి మరియు మాజీ సర్పంచ్ శేష ఓబులరెడ్డి ఇతర ప్రముఖుల ఆధ్వర్యంలో నియామక పత్రాలను ధర్మకర్తల మండలికి అందజేశారు,ముందుగా మంగళ వాయిద్యాలు, బంతిపూల వర్షం మధ్య స్టేట్ డైరెక్టర్ కాటంరెడ్డి శ్రీకాంత్ రెడ్డి కి శేష ఓబులరెడ్డి చింతకుంట్ల బూసిరెడ్డి ప్రస్తుతం చైర్మన్గా బాధ్యతలు చేపట్టిన శకుంతలమ్మ మారినాయుడు ఇతర టిడిపి నాయకులు కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు. గ్రూప్ దేవాలయాల ఈవో మరియు ఇన్స్పెక్టర్ ప్రధాన అర్చకులు శ్రీనివాసచార్యులు స్టేట్ డైరెక్టర్ కాటంరెడ్డి శ్రీకాంత్ రెడ్డి కి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ప్రమాణ స్వీకారం అనంతరం ఆలయ చైర్మన్ కల్లూరి శకుంతలమ్మను మారి నాయుడులను స్టేట్ డైరెక్టర్ కాటంరెడ్డి శ్రీకాంత్ రెడ్డి పూలమాలలు వేసి ఘన సన్మానం చేశారు. ఈ సందర్భంగా కల్లూరి శకుంతలమ్మ మాట్లాడుతూ ఆళ్లగడ్డ నియోజకవర్గ శాసన సభ్యురాలు భూమా అఖిలప్రియ ఆదేశాల మేరకు నేడు పాలకమండలి చైర్మన్ సభ్యులు ప్రమాణ స్వీకారం చేయడం జరిగిందని ఆలయాల పవిత్రతను ఆచార సాంప్రదాయాలను కాపాడుతూ అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు. ఆలయ చైర్మన్ శకుంతలమ్మను పెద్ద సంఖ్యలో మానవులు తరలివచ్చి పూలమాలలు పట్టు శాలువాలు కప్పి సన్మానం చేశారు. మారి నాయుడును సైతం భారీ సంఖ్యలో పూలమాలలు వేసి ఘన సన్మానం చేశారు. అనంతరం ప్రధాన అర్చకులు శ్రీనివాసచార్యుల వారి ఆశీస్సులు పొందారు. ఈ కార్యక్రమంలో కోటపాడు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు ప్రముఖులు మరియు నీటి సంఘం చైర్మన్ సూర్య రామా మాజీ సర్పంచ్ సిరిగిరి రాంభూపాల్ రెడ్డి ఎంపీటీసీ కుందూరు మోహన్ రెడ్డి, సర్పంచ్ భూమా వెంకట వేణుగోపాల్ రెడ్డి,డి మురళి తదితరులు పాల్గొన్నారు. రెండు దేవాలయాల ధర్మకర్తలిమండలి ప్రమాణ స్వీకారం సందర్భంగా ఆలయ ప్రాంగణం ప్రజలతో కిక్కిరిసిపోయింది.

# ప్రతి రైతు పొలానికి సాగునిరు అందిస్తాం







**నంద్యాల జిల్లా అధ్యక్షురాలు గౌరు చరిత రెడ్డి.**
గడివేముల పల్లె వెలుగు దినపత్రిక నంద్యాల జిల్లా గడివేముల మండలం పెసరవాయి కేసి కినాలకు నీటి విడుదల సందర్భంగా గ్రామానికి చెందిన టిడిపి నాయకురాలు లక్ష్మీదేవి, ఒడ్డు ప్రశాంతి, కిసికినల్ అధ్యక్షులు పంట రామచంద్రారెడ్డి, ఈశ్వర్ రెడ్డి, రైతులు ఆమెకు పూలమాలతో ఘన స్వాగతం పలికారు. మొదట గంగమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించి రైతులు సమావేశం ఏర్పాటుచేసి ముఖాముఖి కార్యక్రమంలో రైతులను నిర్దేశించి ఆమె మాట్లాడితు కెసి కెనాల్ నీటి విడుదల బందు కావడంతో రైతులు నా దృష్టికి రావడంతో నేను ఉన్నతాధికారులు, బుడ్డ రాజశేఖర్ రెడ్డి,గిత్త జయ సూర్య,ఎమ్మెల్యేలతో కలిసి ముఖ్యమంత్రి వారి దృష్టికి తీసుకెళ్లడం జరిగింది వారి వెంటనే రైతులకు సాగునీరు అందించాలని సంబంధిత అధికారులకు తక్షణమే నీటి విడుదల చేయాలని ఆదేశించరని. దీనిని ప్రతి రైతు తమ పొలాలకు నీటిని పొదుపుగా వాడుకొని సద్విని చేసుకోవాలని తెలిపారు. రైతులు తెలుగుదేశం, కూటమి ప్రభుత్వం ఉన్నంతవరకు సాగునీరు అందించడంలో ఎప్పుడు అధైర్య పడవద్దు. ఇది రైతు ప్రభుత్వం అని దిమా వ్యక్తం చేశారు. గతంలో జగన్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు గత ఐదు సంవత్సరాలలో ఎప్పుడు రైతులకు జనవరి మొదటి వారంలోనే నీరు బంద్ కావడంతో రైతుల ఆవేదన చాలా అద్వానంగా ఉండేది. ఆ పాలకుల రాజ్యం ఎప్పుడు నీటి కుంటలు ఖాళీ అవుతే అక్కడ ఉన్న మట్టిని సేకరించి అక్రమ సంపాదనకు పాల్పడుతున్న ఆ ప్రభుత్వానికి ప్రజలు గుణపాఠం చెప్పి మళ్లీ ఆంధ్రప్రదేశ్ రైతులు బాగుండాలంటే మన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారు తోనే సాధ్యమని ప్రజలు తీర్పునిచ్చారు. గత వైసిపి ప్రభుత్వంలో తుంగభద్ర గేట్లు కొట్టుకుపోయినా సమయంలో నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించారని విమర్శించారు. తుంగభద్ర గేట్లు మరమ్మతులకు 55 వేల కోట్ల రూపాయలను నిధులు మంజూరు చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారిని గుర్తు చేస్తూ వైసీపీ నాయకుల రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ గురించి మాట్లాడడం దొంగను దొంగ అన్నట్టుగా ఉందన్నారు. నేడు కూటమి ప్రభుత్వము రైతుల కోసం చేస్తున్న విధానాన్ని రైతులు గమనించాలని పిలుపునిచ్చారు. త్వరలోనే అలగనూరు రిజర్వాయర్ మరమ్మత్తులు చేపట్టి వెలగడం పనులను కొడకా మా ప్రభుత్వము హాయంలోనే నెరవేర్చుటకు కృషి చేస్తానని ఆమె పిలుపునిచ్చారు.ఫిబ్రవరి 5వ తేదీన పోతిరెడ్డిపాడు వద్ద ధర్నా నిర్వహిస్తున్న వైసిపి ప్రభుత్వం అక్కడికి వెళ్లే సైకోబ్యాచ్ మాత్రమే అక్కడికి వెళ్తారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో కెసికెనాల్ జిల్లా అధ్యక్షులు రామలింగారెడ్డి, గడివేముల మండల టిడిపి కన్వీనర్ పంట దిలీప్ కుమార్ రెడ్డి,సహకార సంఘం అధ్యక్షులు దేశం సత్యనారాయణరెడ్డి,మండల మాజి అధ్యక్షులు వంగాల శ్రీనివాస్ రెడ్డి,కేసి కినల్ డైరెక్టర్లు పంట రామచంద్ర రెడ్డి, అనసూయమ్మ,ఈశ్వర్ రెడ్డి, రఫిక్ మాజీ , సీతారాం రెడ్డి, జయప్రకాష్ రెడ్డి, ఏరాసు పెద్ద రఘుస్వామి రెడ్డి, తుమ్ బలేశ్వర్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, వలి భాష,అంగజాల కృష్ణ యాదవ్, జయంత్ రెడ్డి,కూటమి నాయకులు, మోహన్ నాగేశ్వర్ రెడ్డి, పుల్లారెడ్డి, వెంకటేశ్వర్లు రైతులు పాల్గొన్నారు.

## పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న బద్వేల్ అసెంబ్లీ మార్కెట్ కమిటీ చైర్మన్ నారిశెట్టి సుప్రజ



**పోరుమామిళ్ల జనవరి 31 (పల్లె వెలుగు)**
పోరుమామిళ్ల రంగసముద్రం గ్రామపంచాయతీ ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ గారు ,ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారి ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మక చేపట్టిన పేదల సేవలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమము శనివారం ఒకరోజు ముందుగానే ప్రారంభం అయినది. అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఎన్‌టిఆర్ భరోసా పెన్షన్ పథకం కింద రూ 4 వేలు పెన్షన్ అందిస్తోంది. బద్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ సుప్రజ పెన్షన్ లబ్ధిదారులందరికీ... ఒకరోజు ముందుగానే పెన్షన్ అందిస్తున్న సుప్రజ గారు టిడిపి, బీజేపీ, జన్స్ప నాయకులు కార్యకర్తలు కూటమి నాయకులు, గ్రామస్తులు, పెన్షన్ల లబ్ధిదారులుతదిపరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పింఛన్ పంపిణీ కార్యక్రమంలోకురువ కార్పొరేషన్ డైరెక్టర్



**గూడూరు పల్లెవెలుగు జనవరి 31**
టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబు కోడుమూరు నియోజక వర్గం టిడిపి సీనియర్ నాయకులు కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ డి విష్ణువర్ధన్ రెడ్డి ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి ఆదేశాల మేరకు ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణీ కార్యక్రమం గూడూరు మండలం పెంచికలపాడు గ్రామం లో ముఖ్య అతిథిగా కురువ కార్పొరేషన్ డైరెక్టర్ కురువ వెంకటరాముడు, గూడూరు మండల కన్వీనర్ సురేష్ పాల్గొన్నవారు. ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది తో కలిసి ఎంపిటిసి మద్దిలేటి, టిడిపి సీనియర్ నాయకుడు కర్ణం చిన్న గిడ్డయ్య, నాగేష,గోపాల్, నాగ సుంకయ్య , టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షుడు,తిప్పన్న, జానకి రాముడు, రామాంజనేయులు, కర్ణం యుగంధర్ మరియు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమం

**బద్వేల్ జనవరి 31 (పల్లె వెలుగు)**
ఈరోజు బద్వేల్ నియోజకవర్గం, గోపవరం మండలం, బేతాయపల్లి పంచాయతీ చిన్న పోలుపల్లి గ్రామంలో జరిగిన పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో బద్వేల్ నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ శ్రీ కే. రితేష్ రెడ్డి గారు పాల్గొన్నారు. గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి ఆదేశాల మేరకు, లబ్ధిదారుల



ఇంటి వద్దకే వెళ్లి రితేష్ రెడ్డి గారు స్వయంగా పెన్షన్లను అందజేశారు. ఒకరోజు ముందుగానే పెన్షన్లు అందిస్తూ పేద ప్రజల పట్ల తమకున్న చిత్తశుద్ధిని చాటుకున్న ముఖ్యమంత్రి గారికి ఈ సందర్భంగా వారు కృతజ్ఞతలు తెలియజేశారు.(ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు: జెడ్పిటిసి జయరాం రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి, వైస్ ఎంపీపీ రామ్మోహన్ రెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్ కొండయ్య, రామ సుబ్బారెడ్డి, సీనియర్ నాయకులు ఎల్లారెడ్డి, శంకర్ రెడ్డి, లగ్గా రమణయ్య, ఎరుకల రెడ్డి, రామచంద్రారెడ్డి, సుధాకర్ నారాయణ, మల్లికార్జున్, పెంచలయ్య, నరసింహ, రఘురాం రెడ్డి, జయరాం, ఓవయ్య, శ్రీను, నాగయ్య, బాల రంగయ్య, బద్వేల్ మండలం క్లస్టర్ ఇంచార్జ్ బిజీవేముల రామచంద్రారెడ్డి, సుధాకర్ రెడ్డి, టీఎన్ఎస్ఎఫ్ స్టేట్ కార్యదర్శి జగదీశ్వర్ రెడ్డి, తెలుగు యువత కార్యదర్శి బిజివేముల మహేందర్ రెడ్డి మరియు కూటమి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సివిల్ రైట్స్ డే-స్పందించిన ఎమ్మార్వో



**కోసిగి, జనవరి- 31 (పల్లెవేలుగు):**
మండలం మూడవ వార్డు ఎస్సీ కాలనీలో అధికారులు నిర్వహించిన సివిల్ రైట్స్ డే కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకుడు తీవ్రమైన ప్రశ్నలు ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు యస్.ఈరేష్ మండల రెవెన్యూ అధికారి (ఎమ్మార్వో)ను ప్రశ్నించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోసిగి మండలం ఆది ఆంధ్ర స్కూల్ విద్యార్థులు (ముఖ్యంగా వలస కుటుంబాల పిల్లలు) కోసం జిల్లా కలెక్టర్ ఆదేశాలతో సమగ్ర శిక్షా అభియాన్ (సాశా) ఆధ్వర్యంలో ఏర్పాటు చేయబడిన సీజనల్ హాస్టల్ ఇంకా ఎందుకు ప్రారంభం కాలేదు చెప్పాలి అన్నారు మూడో వార్డులో ఉన్న ప్రజలు వలసలు వెళ్ళకుండా ఇప్పటివరకు ఉపాధి ఎందుకు చూపించలేదని ప్రశ్నించారు విద్యార్థులు విద్య నుండి దూరం కాకుండా, సీజనల్ హాస్టల్ వసతి కల్పించి సురక్షితంగా చదువుకునే అవకాశం కల్పించాలని అలాగే మూడో వార్డ్ కాలనీలో ఉన్న ప్రజలకు తక్షణమే ఉపాధి కల్పించాలని డిమాండ్ చేశారు స్పందించిన ఎమ్మార్వో వెంటనే జాబ్ కార్డ్ ఉన్న మూడో వార్డు ప్రజలకు ఉపాధి చూపించేందుకు కృషి చేస్తామని అలాగే విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన సీజనల్ హాస్టల్ వసతి ఎంఈఓ తో మాట్లాడి వెంటనే ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో మూడో వార్డు ప్రజలు విద్యార్థులు తదితరులు ఉన్నారు.

## దళితులకు రక్షణ లేకుండా పోయింది




**ఎమ్మిగనూరు పల్లె వెలుగు జనవరి 31**
దళితులంటే అంత చులకనా ఎమ్మార్పీఎస్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ టి యం రమేష్ ను చంపడం ప్రజా సమస్యలను ఎదుర్కొని సమస్యలు తీరిస్తే దళితుల నాయకులపై హత్యలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి దళిత సంఘాలు హెచ్చరిక ఆంధ్రప్రదేశ్ కర్నూలు జిల్లా పత్తికొండ నియోజకవర్గం తుగ్గలి మండలం బొందిమడగల గ్రామానికి చెందిన ఎంఆర్పీఎస్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొందిమడుగుల టి ఎం రమేష్ మాదిగను నిన్నటి దినమున సాయంత్రం వాకింగ్ కు గ్రామ చివరన వెళ్లగా అదే బొందిమడుగుల గ్రామానికి చెందిన కొంతమంది ఆధిపత్య కులాల వారు కాపు కాచి ట్రాక్టర్ తో ఢీ కొట్టి ఇనుపరాడ్లతో విచక్షణ రహితంగా హత్య చేయడం ఈ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఒక చీకటి రోజుగా భావిస్తున్నామని ఎంఆర్పీఎస్ఎస్ రాష్ట్ర అధ్యక్షులు బుంగ సంజయ్ మాదిగ, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి మద్దయ్య, జై భీమ్ ఎమ్మార్పీఎస్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు చిక్కం జానయ్య మాదిగ బాధతో మాట్లాడుతూ, ఒక సోదరుని పోగొట్టుకున్నామని ఆంధ్రప్రదేశ్ ఆధిపత్య కులాలుపై నిప్పుల్లాగా మాటలు వర్షం కురిపించడం జరిగింది. టి ఎమ్ రమేష్ మాదిగ అనే మనిషిని చంపొచ్చు ఏమోగాని ఆశయాన్ని చంపలేరని మాట్లాడి ఆయన భౌతికానికి పూలమాలేసి నివాళులర్పించి ఆయన ఆత్మకు శాంతి కలగాలని దేవుని కోరుకుంటూ కుటుంబ సభ్యులకి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ రేపటి దినమున బొందిమడగల గ్రామంలో అంత్యక్రియలు కార్యక్రమం ఉంటుంది. దళిత గిరిజన సోదరులందరూ కూడా పెద్ద ఎత్తున తరలిరావాలని మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో జై భీమ్ ఎమ్మార్పీఎస్ కర్నూలు జిల్లా అధ్యక్షులు ముత్తు సుమాల మాదిగ, జై భీమ్ ఎమ్మార్పీఎస్ కర్నూలు జిల్లా ప్రధాన కార్యదర్శి గర్జీ హనుమన్న మాదిగ,జై భీమ్ ఎమ్మార్పీఎస్ కర్నూలు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రశాంత్ కుమార్, జై భీమ్ ఎమ్మార్పీఎస్ ఎమ్మిగనూరు నియోజకవర్గ అధ్యక్షులు శవాల బుజ్జి బాబు , నియోజకవర్గ ఇన్చార్జి రాజబాబు మాదిగ, జై భీమ్ ఎమ్మార్పీఎస్ నందవరం మండల ప్రధాన కార్యదర్శి శవాల శాంతిరాజు జై భీమ్ ఎమ్మార్పీఎస్ నందవరం మండల నాయకులు గందాలం తాయన్న,జై భీమ్ ఎమ్మార్పీఎస్ పెద్దకడబూర్ మండల అధ్యక్షుడు మంచోది ఆదాము మాదిగ, జై భీమ్ ఎమ్మార్పీఎస్ పెద్దకడబూర్ మండల ఇన్చార్జి మంచోది రవికుమార్, జై భీమ్ ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు అనిల్ తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## శ్రీశైలంలో మహాశివరాత్రి ఏర్పాట్లను పరిశీలించిన అధికారులు







**-కైలాసద్వారం వద్ద ఏర్పాట్ల పరిశీలన కైలాసద్వారం వద్ద మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల**
**-ఏర్పాట్లను పరిశీలించిన అధ్యక్షులు మరియు కార్య నిర్వహణాధికారి**
**-అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా ఉండాలని ఆదేశం**
**-అధికారులకు దిశానిర్దేశం**

**పల్లె వెలుగు శ్రీశైలం**
శ్రీశైలంలో ఫిబ్రవరి 8 నుంచి 18 వరకు మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు జరగనున్నాయి. భక్తుల సౌకర్యాలను దృష్టిలో ఉంచుకుని ఈ ఉత్సవాలకు వివిధ విస్తృత ఏర్పాట్లు చేయబడుతున్నాయి ఇందులో భాగంగా ఈ రోజు ధర్మకర్తల మండలి అధ్యక్షులు పోతుగుంట రమేష్‌నాయుడు, కార్యనిర్వహణాధికారి యం.శ్రీనివాసరావు దేవస్థానం ఇంజనీరింగ్ మరియు అధికారులతో కలిసి కైలాసద్వారం, హాటకేశ్వరం, ఫాలధార పంచధార ప్రాంతాలను పరిశీలించారు.ఈ సందర్భంగా అధ్యక్షులు మరియు కార్యనిర్వహణాధికారి అధికారులకు పలు సూచనలు చేశారు.ముఖ్యంగా కాలిబాటలో వచ్చే భక్తులు ఎలాంటి అసౌకర్యాలకు గురికాకుండా అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. ముందుగా కైలాసద్వారం వద్ద భక్తులు సేద తీరేందుకు వీలుగా వేయబడిన తాత్కాలిక చలువపందిర్లను (తాత్కాలిక షెడ్డు) పరిశీలించారు. తరువాత ఉత్సవాల సందర్భంగా ఈ షెడ్లకు మంచినీటి వసతి, తాత్కాలిక విద్యుద్దీకరణ మొదలైన ఏర్పాట్లను చేయాలన్నారు. కైలాసద్వారం వద్ద మరియు భీమునికొలను మెట్ల మార్గంలో నిరంతరం మంచినీటి సరఫరా జరుగుతుండాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. కైలాసద్వారం వద్ద గల 20వేల లీటర్ల సామర్థ్యపు శాశ్వత మంచినీటిట్యాంకు (ఆర్.సి.సి ట్యాంకు)నకు నిరంతరం మంచినీటిని సరఫరా జరుగుతుండాలన్నారు..అదేవిధంగా కైలాసద్వారం వద్ద గతంలో వలెనే 5వేల లీటర్ల సామర్థ్యం గల మరో 8 సింటెక్స్ ట్యాంకులు ఏర్పాటు చేయాలన్నారు.ముఖ్యంగా కైలాసద్వారం నుండి భీమునికొలను మార్గములో 1000 లీటర్ల సామర్థ్యం గల ట్యాంకులను కనీసం 6చోట్ల ఏర్పాటు చేయాలని ఆదేశించారు.కైలాసద్వారం వద్ద మొత్తం 60వేల లీటర్లు నీరు వుండేవిధంగా చర్యలు చేపట్టాలన్నారు. అనంతరం కైలాసద్వారం దగ్గర మరియు కైలాసద్వారం హాటకేశ్వరం వద్ద భక్తులు అన్నదానం చేసే ప్రదేశాలను పరిశీలించారు.అన్నదానం చేస్తున్న భక్తబృందాలు,స్వచ్ఛందసేవాసంస్థలకు దేవస్థానం తరుపున పూర్తి సహాయ సహకారాలు అందించాలన్నారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ సమన్వయంతో కైలాసద్వారం వద్ద ఉచిత వైద్యశిబిరం ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. కాలిబాటతో వచ్చే భక్తులు ప్రధానంగా కాలిబొబ్బలు, ఒళ్లునొప్పులు మొదలైన ఇబ్బందులతో బాధపడుతుంటారని, ఈ సమస్యలకు సంబంధించిన మాత్రలు, పూతమందులు మొదలైనవి అందుబాటులో వుంచాలన్నారు.అదేవిధంగా కైలాసద్వారం మరియు పరిసరాలను, భీమునికొలను మెట్ల ప్రారంభ ప్రాంతాన్ని ఎప్పటికప్పుడు శుభ్రపరుస్తుండాలని పారిశుద్ధ్య విభాగాన్ని ఆదేశించారు. ముఖ్యంగా కైలాసద్వారం వద్ద జనరేటర్ ఏర్పాటు చేసి తాత్కాలిక విద్యుద్దీకరణ ఏర్పాటు చేయాలని ఆదేశించారు.తరువాత కార్యనిర్వహణాధికారివారు హాటకేశ్వర ప్రాంతాన్ని పరిశీలించారు.హాటకేశ్వరాలయం వద్ద దేవస్థానం నిర్మిస్తున్న నీటిసంపు నిర్మాణాన్ని పరిశీలించారు.ఈ సంపు నీటినిల్వ సామర్థ్యం 3.90 లక్షల లీటర్లు.ఈ నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేయాలన్నారు. అలాగే నిర్మాణంలో పూర్తి నాణ్యతను పాటించాలన్నారు. తరువాత హాటకేశ్వరం వద్ద దేవస్థానం నిర్మిస్తున్న జల్లుస్నానాల ఏర్పాట్లను పరిశీలించారు.ఈ పరిశీలనలో ఎగ్జిక్యూటీవ్ ఇంజనీరు యం.నరసింహారెడ్డి, సహాయ కార్యనిర్వహణాధికారి బి. మల్లికార్జునరెడ్డి, ఇంచార్జి డిప్యూటీ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్లు పి.వి. సుబ్బారెడ్డి, పి.చంద్రశేఖరశాస్త్రి,అసిస్టెంట్ ఇంజనీర్లు, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.అదేవిధంగా స్థానిక ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ యం. పరమేశుడు, ఫారెస్ట్ బీట్ ఆఫీసరు ఆర్. బాలాజీ కూడా పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి పెద్దపీట








**-అర్జీదారుల సౌకర్యార్థం నూతన వసతులు.**
**-నంద్యాల కలెక్టరేట్‌లో నూతన 'రెవెన్యూ క్లినిక్' మరియు సేవా కౌంటర్ల ప్రారంభం.**
**-అర్జీదారులకు ఇబ్బందులు లేకుండా ప్రత్యేక ఏర్పాట్లు.**
**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.**

**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**
జిల్లాలో ప్రజల రెవెన్యూ సంబంధిత సమస్యలను వేగవంతంగా, సులభంగా పరిష్కరించేందుకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన నూతన రెవెన్యూ క్లినిక్ మరియు సేవా కౌంటర్లను జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి శనివారం ప్రారంభించారు. కలెక్టరేట్‌లోని పీజిఆర్ఎస్ (ప్రజా సమస్యల పరిష్కార వేదిక) ఆవరణలో ఏర్పాటు చేసిన ఈ కౌంటర్ల ప్రారంభ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కొల్లా బత్తుల కార్తీక్, జిల్లా రెవెన్యూ అధికారి రాము నాయక్, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లా నలుమూలల నుండి తమ సమస్యల పరిష్కారం కోసం కలెక్టరేట్‌కు వచ్చే ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఉండాలనే ఉద్దేశంతో, ప్రజా సమస్యల పరిష్కార వేదిక ప్రాంగణంలో అత్యాధునిక సౌకర్యాలతో నూతన షెడ్లను ఏర్పాటు చేశామని తెలిపారు. ప్రజలకు కనీస వసతులు కల్పించడం జిల్లా పరిపాలన బాధ్యత అని పేర్కొన్నారు. ఈ నూతన కౌంటర్ల ద్వారా అర్జీల స్వీకరణ ప్రక్రియ మరింత సరళంగా, పారదర్శకంగా మారుతుందని, అలాగే సమస్యల పరిష్కారానికి కావాల్సిన సమయం కూడా తగ్గుతుందని కలెక్టర్ తెలిపారు. ముఖ్యంగా దూర ప్రాంతాల నుంచి వచ్చే ప్రజలు, వృద్ధులు మరియు దివ్యాంగులు వ్యయ ప్రయాసలు లేకుండా తమ సమస్యలను త్వరగా విన్నవించుకునేలా ఈ ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు వివరించారు. ప్రజలు ఈ సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. ఈ నూతన ప్రాంగణంలో ఏర్పాటు చేసిన విభాగాలు. దివ్యాంగులు మరియు పింఛన్ సమస్యల సహాయ కేంద్రం: వృద్ధులు, శారీరక ఇబ్బందులు ఉన్న దివ్యాంగులు ఎక్కువసేపు వేచి ఉండకుండా తమ సమస్యలను త్వరితగతిన నమోదు చేసుకునేలా ప్రత్యేక కౌంటర్. రెవెన్యూ క్లినిక్ ( రెవిన్యూ క్లినిక్): భూ సంబంధిత అంశాలు సహా ఇతర రెవెన్యూ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక విభాగం. రెవెన్యూ అర్జీల నమోదు & పరిష్కార కేంద్రాలు: రెవెన్యూ అర్జీలను స్వీకరించడం, వాటి ప్రస్తుత స్థితిని తెలియజేయడం కోసం వేర్వేరు కౌంటర్లు. ఇతర అర్జీల నమోదు కేంద్రం: రెవెన్యూయేతర సాధారణ సమస్యలపై వచ్చే అర్జీల స్వీకరణకు ప్రత్యేక కౌంటర్. విశ్రాంతి మరియు వేచి ఉండే స్థలం: అర్జీదారులు తమ వంతు వచ్చే వరకు సౌకర్యవంతంగా కూర్చునేందుకు ఫ్యాన్లు, లైట్లు ఏర్పాటు చేసిన విశాలమైన వెయిటింగ్ హాల్. అన్నదాన షెడ్: మధ్యాహ్న సమయంలో అర్జీదారులు ఆకలితో ఇబ్బంది పడకుండా భోజన సదుపాయం కల్పించేందుకు ప్రత్యేకంగా నిర్మించిన షెడ్. ఈ కార్యక్రమం ద్వారా ప్రజా సమస్యల పరిష్కార ప్రక్రియ మరింత ప్రజాభిముఖంగా మారుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు.

## ప్రజా అవగాహన కార్యక్రమం నిర్వహించిన ఎస్సై వేణుగోపాల్ రాజు

**సి బెళగల్ పల్లెవెలుగు జనవరి 31**



శనివారం బురాండొడ్డి గ్రామంలో సి. బెలగల్ పోలీస్ స్టేషన్‌కు చెందిన సబ్ ఇన్‌స్పెక్టర్ వేను గోపాల్ రాజు ఆధ్వర్యంలో ప్రజా అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో ముఖ్యంగా మహిళలపై జరుగుతున్న నేరాల నివారణ,రోడ్డు భద్రతా నియమాలపై అవగాహన,భూ వివాదాల విషయంలో చట్టపరమైన పరిష్కార మార్గాలు అనే అంశాలపై గ్రామ ప్రజలకు వివరంగా అవగాహన కల్పించబడింది.ఈ సందర్భంగా వేను గోపాల్ రాజు మాట్లాడుతూ, మహిళలపై నేరాలు జరిగితే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని, బాధితులకు పోలీస్ శాఖ నుంచి పూర్తిస్థాయి సహాయం అందించబడుతుందని తెలిపారు. అలాగే రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు హెల్మెట్, సీట్‌బెల్ట్ తప్పనిసరిగా వినియోగించాలి, మద్యం సేవించి వాహనాలు నడపకూడదని, ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించాలని సూచించారు.భూ వివాదాల విషయంలో గ్రామస్థులు చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకోకుండా రెవెన్యూ శాఖ మరియు పోలీస్ శాఖను సంప్రదించి సమస్యలను శాంతియుతంగా పరిష్కరించుకోవాలని తెలిపారు.ఈ అవగాహన కార్యక్రమంలో గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు మరియు స్థానిక ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# గోస్పాడు గ్రామంలో నూతన రేషన్ షాప్ ను ప్రారంభించిన టీడీపీ రాష్ట్ర నాయకులు ఎన్ఎండి ఫయాజ్





**పల్లె వెలుగు గోస్పాడు.**
నంద్యాల నియోజకవర్గం గోస్పాడు మండలంలోని గోస్పాడు గ్రామంలో పరదేశి బాలన్న కి నూతనంగా మంజూరైన రేషన్ షాప్‌ను టీడీపీ యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎన్ ఎం డి ఫయాజ్ మాట్లాడుతూ, పేదలకు నిత్యావసర సరుకులు సకాలంలో, పారదర్శకంగా అందించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని, రేషన్ వ్యవస్థను ప్రజలకు మరింత చేరువ చేసే దిశగా ఈ రేషన్ షాప్ ఉపయోగపడుతుందని తెలిపారు.అదే విధంగా కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో వృద్ధులకు ఇంటివద్దకే రేషన్ సరుకులు అందించడం జరుగుతుందన్నారు.గత వైసీపీ ప్రభుత్వం రేషన్ వాహనాలతో పేరిట ప్రజలకు రేషన్ సరుకులను దూరం చేస్తే కూటమి ప్రభుత్వం రేషన్ షాపులను ఎల్లవేళలా తెరిచి ఉంచడంతో ప్రజలు తమకు వీలైన సమయంలో సరుకులు పొందవచ్చున్నని తెలిపారు. ఈ కార్యక్రమంలో గోస్పాడు మండలం ఇంచార్జ్ కాటంరెడ్డి తులసి రెడ్డి,శీలం భాస్కర్ రెడ్డి, క్రిష్ణాపురం బాలిశ్వర్ రెడ్డి,చిల్లంకూరు శ్రీనివాస రెడ్డి,గోస్పాడు బీసీ నాయకులు ఫరూక్ హుస్సేన్,10వ క్లస్టర్ డి మనోజ్,పండ్లపురం చిన్న హుస్సేనయ్య,డీలర్ అన్నపురెడ్డి విజయ్,జిల్లెల్ల సదాశివా రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, చింతకుంట శ్రీనివాస రెడ్డి,పసురపాడు రమేష్, నెహ్రూనగర్ రమణారెడ్డి, శ్రీనివాస రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణి కార్యక్రమం లో ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి




**సి బెళగల్ పల్లెవెలుగు జనవరి 31**
బెలగల్ మండలం బురాన్ దొడ్డి గ్రామంలో కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరిఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంప్పిని కార్యక్రమం పాల్గొన్నారు ఈ సందర్భంగా అర్హులైన వృద్ధులు,(దివ్యాంగులు,వితంతువులకు ఇంటింటా వెళ్లి పెన్షన్ పంపిణీ చేసి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పేదల జీవితాల్లో భరోసా కల్పించే ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకం ప్రభుత్వం ప్రజల పట్ల చూపుతున్న నిబద్ధతకు నిదర్శనమని ఎమ్మెల్యే తెలిపారు.ఏడాదికి 33 , 600 కోట్లు ఏడాదికి ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల కింద ఇవ్వడం జరుగుతుందని తెలియజేశారు.సూపర్ సిక్స్ పథకాలు అమలు చేశామని సంక్షేమంతో పాటు అభివృద్ధి ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ముందుకు తీసుకెళ్తున్నారని పేర్కొన్నారు.అనంతరం ఈ గ్రామంలో ఉన్నత పాఠశాలను సందర్శించి విద్యార్థుల తో ఎమ్మెల్యే ముచ్చటించి పాఠశాలలో సదుపాయాల గురించి తెలుసుకున్నారు అలాగే రాబోయే 10 వ తరగతి పరీక్షల్లో మంచి ఉత్తీర్ణత సాధించి ఉజ్వల భవిష్యత్తుకు ఇప్పుడే పునాది వేసుకోవాలని విద్యార్థులకు సూచనలు చేశారు .ఈ కార్యక్రమంలో మండల నాయకులు కూటమి నాయకులు కార్యకర్తలు , సచివాలయ సిబ్బంది , అధికార యంత్రాంగం మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్ లలో పట్టుబడిన 122 కేజీల 498 గ్రాముల గంజాయిని ధ్వంశం చేసిన జిల్లా పోలీసు అధికారులు




**పల్లె వెలుగు నంద్యాల క్రైమ్.**
నంద్యాల జిల్లా మాదకద్రవ్య నిర్మూలన కమిటీ నంద్యాల జిల్లాలోని 11 పోలీస్ స్టేషన్లలో గంజాయి పై 36 కేసులు నమోదు కాగా ఈ కేసులలో స్వాధీనం చేసుకున్న 122కేజీల 498 గ్రాముల గంజాయిని నాశనం చేయడానికి ఎన్ డి పి ఎస్ చట్టం నిబంధనల ప్రకారం నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఐపీఎస్ మరియు నంద్యాల జిల్లా డి డి సి కమిటీ సభ్యులు, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ వారు, ఎక్సైజ్ డిపార్ట్మెంట్ వారు మరియు పంచాయతీదారుల సమక్షంలో ఈరోజు అనగా 31.01.2026 తేదీన జె ఎస్ డబ్ల్యు సిమెంట్ లిమిటెడ్ (జిందాల్ సిమెంట్ ఫ్యాక్టరీ) మెషినరీలో గంజాయిని దహనం చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తో పాటు అడిషనల్ ఎస్పీ అడ్మిన్ ఎన్. యుగంధర్ బాబు , డి.ఎస్.పి ప్రమోద్ , డి సి ఆర్ బి ఇన్స్పెక్టర్ మురళీధర్ రెడ్డి , సంబంధిత ఎస్ హెచ్ ఓ లు (ఇన్స్పెక్టర్లు) డి డి సి కమిటీ సభ్యులు, గడివేముల తాసిల్దార్ ,పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ వారు, ఎక్సైజ్ డిపార్ట్మెంట్ వారు వి ఆర్ ఓ లు పాల్గొన్నారు.

# పశు సంపద పెంపొందించడమే లక్ష్యం ఏడిఏ డాక్టర్ మనోరంజన్ ప్రతాప్

**రుద్రవరం పల్లె వెలుగు :-**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ పశు సంవర్ధక శాఖ ప్రవేశపెట్టిన ఉచిత పశు ఆరోగ్య శిబిరాలు పశు సంపదను పెంపొందించుకోవడం రక్షించుకోవడమే లక్ష్యంగా కొనసాగుతున్నాయని రుద్రవరం పశు సంవర్ధక శాఖ సహాయ సంచాలకులు డాక్టర్ మనోరంజన్ ప్రతాప్ పేర్కొన్నారు. రుద్రవరం మండల పరిధిలోని పేరూరు గ్రామంలో శు క్రవారం పశు ఆరోగ్య శిబిరాలలో పాల్గొని వందలాది మూగజీవాలకు ఆయన వైద్య సేవలు అందించారు. ఈ సందర్భంగా డాక్టర్ మనోరంజన్ ప్రతాప్ మాట్లాడుతూ ఉచిత పశు ఆరోగ్య శిబిరాలు పాడి పరిశ్రమ రైతన్నలకు వరాల వంటివని అన్నారు. ప్రతి గ్రామంలో పశు ఆరోగ్య శిబిరాలు.పశువుల ఆరోగ్య రక్షణ,



వ్యాధుల నివారణ మరియు శాస్త్రీయ పశుపోషణపై అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. పశువైద్య చికిత్సలు, గర్భకోశ వ్యాధుల చికిత్స, నట్టల నివారణ మందుల పంపిణీ, ఉచిత టీకాలు మరియు వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని ఏడిఏ డాక్టర్ మనోరంజన్ ప్రతాప్ తెలియజేశారు. పాడి పరిశ్రమను నమ్ముకొని పశు పోషనే ధ్యేయంగా జీవిస్తున్న కుటుంబాలకు పశువులను కాపాడుకోవాల్సిన బాధ్యత పశు పోషకులందరిపై ఉందని ఈ ఉచిత




శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. పశు సంవర్ధక శాఖ సిబ్బంది బాధ్యతాయుతంగా విధులు నిర్వహిస్తూ పశుసంపదను పెంపొందించు కోవడమే లక్ష్యంగా కృషి చేస్తున్నట్లు డాక్టర్ మనోరంజన్ ప్రతాప్ పేర్కొన్నారు.

# జాతర కు బందోబస్ ఏర్పాట్లు

**కోసిగి, జనవరి- 31 (పల్లెవేలుగు):**
సంప్రదాయబద్ధంగా కోసిగి మండల కేంద్రంలో శుక్రవారం జరగబోవు శ్రీ ఎల్లమ్మ తల్లి జాతర సందర్భంగా చేపట్టవలసిన ముందస్తు ఏర్పాట్లను ఎమ్మిగనూరు డిఎస్పి ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ పరిశీలన సమయంలో జాతరకు హాజరయ్యే భక్తుల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణ దృష్ట్యా చేపట్టవలసిన బందోబస్తు మరియు ట్రాఫిక్ నియంత్రణ చర్యలపై సమగ్రంగా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కోసిగి సర్కిల్ సీఐ కి మరియు కోసిగి పోలీస్ స్టేషన్ యస్ఐ కి ఈ క్రింది అంశాలపై స్పష్టమైన సూచనలు మరియు ఆదేశాలు జారీ చేశారు. జాతర ప్రాంతంలో తగిన సంఖ్యలో పోలీస్ సిబ్బందిని నియమించి పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయడం, భక్తుల రాకపోకలకు అంతరాయం కలగకుండా ట్రాఫిక్ నియంత్రణ,



డైవర్షన్లు మరియు పార్కింగ్ ఏర్పాట్లు ముందుగానే సిద్ధం చేశారు. రద్దీ ప్రాంతాలలో క్యూలైన్లు, వాచ్ టవర్స్ / పాయింట్లు ఏర్పాటు చేసి నిరంతర పర్యవేక్షణ చేపటారు. మహిళలు, పిల్లలు, వృద్ధుల భద్రతపై ప్రత్యేక దృష్టి సారించి అనవసర సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. మద్యం సేవించి గందరగోళం సృష్టించే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. అత్యవసర పరిస్థితుల దృష్ట్యా త్వరిత స్పందన బృందాలు సిద్ధంగా ఉంచారు. స్థానిక కమిటీ సభ్యులు, ఆలయ నిర్వాహకులతో సమన్వయం చేసుకుంటూ



శాంతియుతంగా జాతర నిర్వహణకు చర్యలు తీసుకోవడం. అదేవిధంగా, జాతరకు హాజరయ్యే భక్తులు పోలీసులకు సంపూర్ణ సహకారం అందించి, విధి నిర్వహణలో ఉన్న పోలీసు సిబ్బంది సూచనలను పాటిస్తూ, జాతర శాంతియుతంగా మరియు సజావుగా నిర్వహించబడేలా సహకరించాలని ఎమ్మిగనూరు డిఎస్పి ప్రజలకు పిలుపునిచ్చారు. డీఎస్పీ సూచనల మేరకు, జాతరను శాంతియుతంగా, భక్తుల భద్రతకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ముందస్తు చర్యలు చేపట్టబడతాయని తెలిపారు.

# ఆంబోతు లాగా వ్యవహరిస్తున్న అంబటి రాంబాబు

**-అంబటి వ్యాఖ్యలు క్షమించరానివి.**

**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**
సంఘవిద్రోహ శక్తిగా రాంబాబు వ్యవహరిస్తున్నాడు. అంబటి రాంబాబు వ్యాఖ్యలపై తెలుగుదేశం పార్టీ సీరియస్ గా వ్యవహరించాలి. నిప్పులు చెరిగిన రాష్ట్ర న్యాయ మైనారిటీ మంత్రి ఎన్ఎండి ఫరూక్.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పై దుర్మార్గపు, అసభ్య పదజాలంతో బహిరంగంగా మాట్లాడిన అంబటి రాంబాబు ఆంబోతు లాగా వ్యవహరిస్తున్నాడని రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ధ్వజమెత్తారు. అంబటి రాంబాబు మాట్లాడిన మాటలు క్షమించరానివని మంత్రి ఫరూక్ నిప్పులు చెరిగారు. శనివారం నంద్యాలలో మంత్రి ఫరూక్ మాట్లాడారు. తిరుపతి లడ్డూలో కల్తీ జరిగింది వాస్తవమేనంటూ సిట్ నివేదిక స్పష్టం చేయడంతో వైసిపి నాయకుల్లో వణుకు ప్రారంభమైందని ధ్వజమెత్తారు. ఫ్లెక్సీలను ఏర్పాటు చేస్తే దౌర్జన్యంగా వాటిని తీసి వేయడానికి వచ్చిన రాంబాబు , స్థానిక టిడిపి నాయకులు కార్యకర్తలపై బూతులతో మాట్లాడడం దారుణమని అన్నారు. చంద్రబాబు కుటుంబంపై అసభ్య పదజాలం, దుర్మార్గపు మాటలతో అంబటి రాంబాబు మాట్లాడి సంఘవిద్రోహ శక్తిగా తయారయ్యాడని మంత్రి ఫరూక్ విరుచుకుపడ్డారు. మంత్రిగా పని చేసిన వ్యక్తి బహిరంగంగా ఎలా మాట్లాడాలి అన్న విషయాన్ని పక్కన పెట్టి చంద్రబాబు కుటుంబం గురించి దారుణంగా మాట్లాడడం నీచాతి నీచమని మంత్రి అన్నారు. వైసీపీ నాయకులకు చట్టసభల్లో కూడా ఇలాగే బూతులతో మాట్లాడటం వెన్నతో పెట్టిన విద్య అని ఎద్దేవా చేశారు. మంత్రిగా, శాసనమండలి చైర్మన్ గా, ఎంతో సీనియర్ గా ఉన్న తనపై కూడా వైసీపీ ప్రభుత్వ హయాంలో శాసనమండలిలో జోగి రమేష్ ఇదేవిధంగా మాట్లాడిన విషయాన్ని మంత్రి ఫరూక్ గుర్తు చేశారు. జోగి రమేష్ మాట్లాడిన అన్ పార్లమెంటరీ లాంగ్వేజ్ పదాలను తీసివేయాలని అప్పట్లోనే శాసనమండలి ప్రివిలైజ్ కమిటీని తాను కోరినప్పటికీ రికార్డుల నుంచి తీసివేయలేదని మంత్రి పేర్కొన్నారు. ఇప్పటికి కూడా అప్పట్లో తనపై జోగి రమేష్



చేసిన అన్ పార్లమెంటరీ లాంగ్వేజ్ పదాలు శాసనమండలి రికార్డుల్లో ఉన్నాయని మంత్రి ఫరూక్ అన్నారు.రాష్ట్రానికి నాలుగు సార్లు ముఖ్యమంత్రిగా చేసిన వ్యక్తి చంద్రబాబు గురించి అంబటి రాంబాబు ఆంబోతు లాగా మాట్లాడడంపై రాష్ట్ర ప్రజలందరూ వైసిపి తోపాటు, ఆ పార్టీ నాయకులు వ్యవహరిస్తున్న తీరును చూసి అసహ్యించుకుంటున్నారని మంత్రి ఫరూక్ ధ్వజమెత్తారు. అంబటి రాంబాబు పై తక్షణమే కేసులు నమోదు చేసి, చట్టపరమైన చర్యలు, జైలుకు పంపాలని మంత్రి ఫరూక్ పేర్కొన్నారు. అంబటి రాంబాబు వ్యాఖ్యల వ్యవహారాన్ని తెలుగుదేశం పార్టీ సీరియస్ గా తీసుకుని వెంటనే చర్యలు తీసుకోవాలని అన్నారు. అంబటి రాంబాబును వదిలేస్తే ఆ పార్టీ నాయకులు మరింత రెచ్చిపోతారని అన్నారు.వైసిపి నాయకులు దుర్మార్గంగా అసభ్యంగా, మాట్లాడుతుంటే ఆ పార్టీ నాయకుడు జగన్ నవ్వుతూ ఆనందపడుతుంటాడని మంత్రి ఫరూక్ ఎద్దేవా చేశారు. తక్షణమే అంబటి రాంబాబును అరెస్ట్ చేసి జైల్లో పెట్టాలని మంత్రి ఫరూక్ స్పష్టం చేశారు.

# టీఏం. రమేష్ ఏమ్మర్పి ఎస రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ హత్యకు కారకులైన వారిని కఠినంగా శిక్షించాలి

**-ఎమ్మెస్ ఎఫ్ నంద్యాల జిల్లా అధ్యక్షులు అనిల్ మాదిగ**



**పల్లెవెలుగు బేతంచెర్ల ప్రతినిధి ( జనవరి 31 )**
మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (వీ౼రూ౼రూ) రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, మాదిగ జాతి ముద్దు బిడ్డ బొందిమడుగుల టి.ఎం. రమేష్ మాదిగ గారి మరణం మాదిగ జాతికి తీరని లోటు అని మీఖీ నంద్యాల జిల్లా అధ్యక్షులు అనిల్ మాదిగ శనివారం అన్నారు.నిన్న సాయంత్రం వాకింగ్‌కు వెళ్లిన సమయంలో, పిరికిపందల్లా ట్రాక్టరుతో గుద్ది, రాడ్లతో దాడి చేసి ఆయనను బలితీసుకోవడం అత్యంత హేయమైన చర్య. ఆసుపత్రిలో మృత్యువుతో పోరాడి ఆయన తుదిశ్వాస విడవడం ఉద్యమ లోకాన్ని కన్నీటి పర్యంతం చేస్తోంది.దరమేష్ మాదిగ గారి మరణంతో మాదిగ జాతి ఒక బలమైన గొంతుకను కోల్పోయింది. ఆయన నిష్క్రమణ కేవలం ఒక కుటుంబానికో, ఒక సంస్థకో పరిమితం కాదు ఇది మొత్తం సామాజిక పోరాటానికే పెద్ద దెబ్బ. ఈ అమానుష దాడికి పాల్పడిన నిందితులను కఠినంగా శిక్షించాలని, ఆయన కుటుంబానికి న్యాయం జరగాలని పద్మ శ్రీ మంద క్రిష్ణ మాదిగ అన్న గారి పక్షాన డిమాండ్ చేస్తున్నాము. బాధిత కుటుంబానికి న్యాయం చేయడం లో అధికారులు నిర్లక్ష్యం చేస్తే, పద్మ శ్రీ మంద క్రిష్ణ మాదిగ గారి ఆదేశాల మేరకు జిల్లా అంతటా ఉద్యమని ఉధృతం చేస్తాము అని అయన తెలియజేశారు.

# నేడు శ్రీశైలంలో గిరిప్రదక్షిణ

## -నేడు మాఘమాస పౌర్ణమి

**పల్లె వెలుగు శ్రీశైలం...**

శ్రీశైలంలో నేడు మాఘమాస పౌర్ణమి పురస్కరించుకుని శ్రీశైల గిరిప్రదక్షిణ కార్యక్రమం శ్రీశైల దేవస్థానం సాంప్రదాయబద్ధంగా నిర్వహించనున్నది ఈ రోజు సాయంత్రం శ్రీస్వామిఅమ్మవార్ల మహామంగళహారతుల అనంతరం ఈ గిరిప్రదక్షిణ ప్రారంభవుతుంది.ఆలయ మహాద్వారం నుండి మొదలైన ఈ ప్రదక్షిణ గంగాధరమండపం, అంకాళమ్మ ఆలయం,నందిమండపం, బయలువీరభద్రస్వామి ఆలయం నుండి అలంకారేశ్వర ఆలయం



మీదుగా వలయ రహదారిపైకి చేరుకుంటుంది. అక్కడి నుండి సారంగధర మఠం మీదుగా సాగి హేమారెడ్డి మల్లమ్మ మందిరం వద్దకు చేరుకుంటుంది. హేమారెడ్డి మల్లమ్మ మందిరం నుంచి మహిషాసురమర్ధిని, రుద్రాక్షమఠం, విభూతిమఠాల మీదుగా రుద్రవనంలోకి చేరుకుంటుంది. రుద్రవనం నుంచి నందిమండపం వద్దకు రావడంతో ఈ గిరి ప్రదక్షిణ ముగుస్తుంది. శ్రీశైలక్షేత్రములోని ప్రాచీనమఠాలను, ఆలయాలను భక్తులచేత దర్శింపజేయిస్తూ వారిలో భక్తిభావాలను మరింతగా పెంపొందింపజేయాలని, అదేవిధంగా క్షేత్రాన్ని ఆధ్యాత్మికంగా తీర్చిదిద్దడంలో భాగంగా ఈ గిరిప్రదక్షిణను నిర్వహించడం జరుగుతోంది. ఇల కైలాసంగా ప్రసిద్ధమైన శ్రీశైలమహాక్షేత్రములో గిరిప్రదక్షిణ చేయడం ఎంతో ఫలప్రదం. కావున యాత్రికులు మరియు స్థానికులు ఈ గిరిప్రదక్షిణ కార్యక్రమములో పాల్గొనవలసినదిగా కోరడమైనది.

# ఆన్లైన్ మోసాలపై అవగాహన





**కోసిగి, జనవరి -31 (పల్లెవేలుగు):**

డిఎస్పీ గౌ. భార్గవి ఈ సందర్భంగా మాట్లాడుతూ సమాజంలో మహిళలు మరియు బాలికల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. మహిళలు, బాలికలు ఎలాంటి సమస్యలు, వేధింపులు లేదా అన్యాయాలు ఎదుర్కొన్నా భయపడకుండా ధైర్యంగా పోలీస్ శాఖను సంప్రదించాలని సూచించారు. డయల్ 112, మహిళా హెల్ప్‌లైన్‌లు మరియు ఇతర అత్యవసర సేవలు మహిళల భద్రత కోసం ఎప్పుడూ అందుబాటులో ఉంటాయని తెలిపారు. పోలీస్ శాఖ మహిళల రక్షణకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. గ్రామస్థులు తమ పరిసర ప్రాంతాల్లో మహిళలపై జరుగుతున్న అనుమానాస్పద ఘటనలను వెంటనే పోలీస్ అధికారుల దృష్టికి తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు. కోసిగి సీఐ బిఏ. మంజునాథ్ మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో ప్రజలు ఎక్కువగా బాధితులవుతున్న సైబర్ నేరాలు మరియు ఆన్‌లైన్ మోసాలపై విస్తృతంగా అవగాహన కల్పించారు. ముఖ్యంగా అనుమానాస్పద లింకులు, ఞాఖ ఫైళ్లు ఓపెన్ చేయడం వల్ల బ్యాంక్ ఖాతాల నుంచి డబ్బులు పోయే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని హెచ్చరించారు. ఞూ, ఞాపీ పిన్‌లు, బ్యాంక్ ఖాతా వివరాలు ఎట్టి పరిస్థితుల్లోనూ ఎవరికీ తెలియజేయకూడదని స్పష్టంగా తెలిపారు. ఎవరైనా సైబర్ మోసాలకు గురైతే ఆలస్యం చేయకుండా వెంటనే 1930 కు ఫోన్ చెయ్యడం గాని లేదా పోలీస్ శాఖను సంప్రదించాలని సూచించారు. అదేవిధంగా రోడ్డు భద్రత అంశంపై మాట్లాడుతూ, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్, నాలుగు చక్రాల వాహనదారులు సీట్ బెల్ట్ తప్పనిసరిగా వినియోగించాలని తెలిపారు. మద్యం సేవించి వాహనం నడపడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశాలు అధికమని, ట్రాఫిక్ నియమాలను తప్పనిసరిగా పాటించాలని ప్రజలకు సూచించారు. అలాగే ప్రభుత్వం నుండి వచ్చే ×ఎ=ూ కాల్స్ గురించి వివరిస్తూ వాటిని పూర్తిగా విని సరైన సమాధానం ఇవ్వాలని సూచించారు. కోసిగి ఎస్ఐ డి.రమేష్ రెడ్డి మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణలో ప్రజల పాత్ర అత్యంత కీలకమని వివరించారు. గ్రామాల్లో శాంతియుత వాతావరణం కొనసాగాలంటే పోలీస్ శాఖతో పాటు ప్రజల సహకారం తప్పనిసరిగా అవసరమని తెలిపారు. గ్రామాల్లో ఏవైనా అనుమానాస్పద వ్యక్తులు, తెలియని వ్యక్తుల కదలికలు లేదా అక్రమ కార్యకలాపాలు కనిపిస్తే వెంటనే పోలీస్ అధికారులకు సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు. ప్రజలు చట్టాన్ని గౌరవిస్తూ, పోలీస్ శాఖకు సంపూర్ణ సహకారం అందిస్తే గ్రామాల్లో శాంతి భద్రతలు మరింత బలోపేతం అవుతాయని తెలిపారు. అలాగే ప్రభుత్వం నుండి వచ్చే ×ఎ=ూ కాల్స్ గురించి వివరిస్తూ వాటిని పూర్తిగా విని సరైన సమాధానం ఇవ్వాలని సూచించారు. ఈ అవగాహన కార్యక్రమంలో గ్రామస్తులు చురుకుగా పాల్గొని తమ సమస్యలు, సందేహాలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. వాటిపై అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# రహదారి ప్రమాదాల నియంత్రణే లక్ష్యం







**-కర్నూలు రేంజ్ డిఐజి డాక్టర్ కోయ ప్రవీణ్ ఐపియస్**

**-కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్**

**పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్ :**

ప్రతి శనివారం రోడ్డు భద్రత పై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని పోలీసు అధికారులకు కర్నూలు రేంజ్ డిఐజి డాక్టర్ కోయ ప్రవీణ్ ఐపియస్ , కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ లు ఆదేశాలు జారీ చేశారు. వాహనదారులు రహదారి భద్రత నియమాలు పాటిస్తే రోడ్డు ప్రమాదాల నివారణ సాధ్యమవుతుందని తెలిపారు. ఈ సంధర్భంగా కర్నూలు జిల్లా వ్యాప్తంగా ఉన్న ఆయా పోలీసుస్టేషన్ పరిధులలో జిల్లా పోలీసు అధికారులు ప్రజలకు రోడ్డు భద్రత , ట్రాఫిక్ నిబంధనల పై సమావేశాలు నిర్వహించి, అవగాహన కల్పించారు. మైనర్లు వాహనాలు నడపకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. బైక్ లు నడిపే వారు ఖచ్చితంగా హెల్మెట్లు ధరించే విధంగా , ఓవర్ స్పీడ్ , ఓవర్ లోడ్ తో వాహనాలు వెళ్ళకుండా, డ్రంకెన్ డ్రైవ్ చేయరాదని తదితర రోడ్డు భద్రత ప్రాముఖ్యతల పై ప్రజలకు అవగాహన కల్పించారు. జనవరి 1 నుండి జనవరి 30 వరకు జిల్లా వ్యాప్తంగా ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనలకు పాల్పడిన వారిపై ఈ - చలనాలు నమోదు చేశారు. అధిక వేగంతో వాహానాలు నడిపిన వారి పై 809 హెల్మెట్ ధరించకుండా వాహనం నడిపిన వారి పై 738 , సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేసిన వారి పై 152 ఈ - చలాన్ జరిమానాలు నమోదు చేశారు. మద్యం సేవించి వాహానాలు నడిపిన 781 మంది పై బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించిన 1,334 మంది పై కేసులు నమోదు చేశారని కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ తెలిపారు.

# ఐఏయూవైఎస్ఏ ఆధ్వర్యంలో విద్యార్థులకు బాక్సులు పంపిణీ

**పల్లె వెలుగు దినపత్రిక.31**

, దమ్మాయిగూడ: ఇంటర్నేషనల్ ఓమౌజయా యునైటెడ్ యంగ్ స్టార్స్ అసోసియేషన్ సంస్థ వ్యవస్థాపకుడు, వరల్డ్ బుక్ అఫ్ రికార్డు గ్రహిత మాస్టర్ ఎస్.పి.మ్యాస్ట్రో ఆధ్వర్యంలో మేడ్చల్ జిల్లాలోని కాప్రా ప్రాంతంలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు క్యారేజ్ బాక్సులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సంస్థ ప్రతినిధులు పరమోజీ బ్రహ్మ శాస్త్రజ్ఞ, పరమోజీ శ్రీ ఋషి ప్రజ్ఞానంద స్వామీజీ వారి సమక్షంలో ఓమౌజయా కాప్రా సేవా సమితి అధ్యక్షులు గణేష్, ఓమౌజయా విశ్వ మహిళా సేవా సమితి సహకారంతో పాఠశాలలో ఏర్పాటు చేసిన నేటి బాలలే రేపటి పౌరులని, మానవ సేవే మాధవ సేవ అంటూ



విద్యార్థులకు నిత్యం అవసరం అయ్యే క్యారేజ్ బాక్సులు అందించి, ఉపాధ్యాయులకు ధర్మం ప్రకారం సారె అందించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మాట్లాడుతూ.. మన భారత దేశం అన్ని దేశాలకు ధర్మం నేర్పిన దేశం అని, ఇలాంటి మహాగురు ఓమౌజయా వారి ఆజ్ఞతో ధార్మిక సేవలు చేస్తున్న సంస్థ ప్రతినిధుల రూపంలో ధర్మం నడుస్తుందని ప్రసంశించారు. ఈ కార్యక్రమంలో ఐఏయూవైఎస్ఏ అధ్యక్షుడు తిరుమల ఋషి, సభ్యులు, భక్తోమౌజయులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ అంబా రామలింగేశ్వర స్వామి ఆలయ చైర్మన్ గా సందీప్ రెడ్డి

**వెల్దండ జనవరి 31 ప్రతినిధి రామానుజన్ (పల్లె వెలుగు దినపత్రిక):**

వెల్దండ మండలం గుండాల గ్రామంలో దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన శ్రీ అంబా రామలింగేశ్వర స్వామి దేవాలయ కమిటీ చైర్మన్ గా రెండోసారి కాంగ్రెస్ నాయకుడు మల్లేపల్లి సందీప్ రెడ్డి నియమితులయ్యారు. శనివారం ఆలయంలో దేవాలయ శాఖ ఇన్స్పెక్టర్ కవిత, ఈవో ప్రసాద్ సమక్షంలో పలువురు సభ్యులు నియమితులయ్యారు. అధికారులు వారితో ప్రమాణస్వీకారం చేయించారు. అనంతరం వారిని శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో రైతు విభాగం తాలూకా అధ్యక్షులు పర్వత్ రెడ్డి, అర్చకులు కృష్ణయ్య శర్మ, నరహరి శర్మ, సురేష్ శర్మ, తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే బివి జయనాగేశ్వరెడ్డి కృషితో రోడ్డు పనులు



**-మండల టీడీపీ నాయకులు**



**నందవరం పల్లె వెలుగు జనవరి 31**

ఎమ్మెల్యే బివి జయగనాగేశ్వరరెడ్డి కృషితో ప్రజల ఇబ్బందులను తీర్చేందుకు కనకవీడు పేట గ్రామం నుండి నాగలదిన్నె గ్రామంలోని బైసాస్ రోడ్డు వరకు సుమారు రూ 2. కోట్లతో 5 కిలో మీటర్ల మేర తారు రోడ్డు నిర్మాణ పనులను వేగంగా కొనసాగిస్తున్నారు. ఈ తారు రోడ్డు పనులను శనివారం నందవరం మండల టీడీపీ అధ్యక్షులు కాశీంవలి మండల నాయకులు పరిశీలించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.ప్రజలకు రవాణా కష్టాలు తీర్చేందుకు కూటమి ప్రభుత్వం రోడ్లను నిర్మిస్తోందని అన్నారు. నందవరం మండల పరిధిలో అభివృద్ధి ఎమ్మెల్యే బివి జయనాగేశ్వరెడ్డి తోనే సాధ్యమన్నారు. ఆనాడు స్వర్గీయ బివి మోహన్ రెడ్డి చేసిన మంచి పనులను ఇప్పటికీ ప్రజలు గుర్తు పెట్టుకున్నారని, ఇప్పుడు ఆయన తనయుడు బివి జయనాగేశ్వ రెడ్డి చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలు ఎన్నిటికీ మరువరని అన్నారు. ఎమ్మిగనూరు నియోజకవర్గం అన్ని విధాలుగా అభివృద్ధి ముందుకు సాగుతోంది అంటే ఒక్క బివి జయనాగేశ్వరెడ్డి తోనే సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో నందవరం మండల టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమం

**పోరుమామిళ్ల జనవరి 31 (పల్లె వెలుగు )**

ఈరోజు బద్వేల్ నియోజకవర్గం, పోరుమామిళ్ల మండలం, తిమ్మారెడ్డి పల్లె పంచాయతీ గ్రామంలో జరిగిన పెన్షన్ పంపిణీ ఈ కార్యక్రమంలో సెక్రెటరీ బూత్ కన్వీర్ పగిడి సందీప్ టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు. గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి ఆదేశాల మేరకు, లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి స్వయంగా పెన్షన్లను అందజేశారు. ఒకరోజు ముందుగానే పెన్షన్లు అందిస్తూ పేద ప్రజల పట్ల తమకున్న చిత్తశుద్ధిని చాటుకున్న ముఖ్యమంత్రి గారికి ఈ సందర్భంగా వారు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; M Mahesh Babu RNI No: APTEL/2012/46499Phone No 9849499960,9059696959 Email id: Pallevelugunews9@gmail.com